



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, నవంబరు 22, 2023

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-




## దొరల రాజ్యాన్ని భూస్థాపితం చేస్తా

**పాలమూరు బిడ్డకు నాయకత్వం వహించే అవకాశం వచ్చింది**

**70 ఏళ్ల తర్వాత వచ్చిన ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**

**వనపర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట ప్రచార సభల్లో రేవంత్‌రెడ్డి**

డిసెంబరు 9న తెలంగాణలో దొరల రాజ్యాన్ని భూస్థాపితం చేసి.. ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిస్తానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నల్లమల బిడ్డగా ఇది తన శపథమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు, బళ్లు, రోడ్లు, కరెంటు, కాలేజీలు వచ్చాయని, నేడు ఒక్క హైదరాబాద్ నుంచే ఏటా రూ.70 వేల కోట్ల ఆదాయం వస్తుందంటే ఇందిరమ్మ రాజ్యం ఫలితమేనని చెప్పారు. కేసీఆర్ పాలనలో వచ్చినదేమైనా ఉందంటే అది 1800 బార్ షాపులు, 3 వేల వైన్ షాపులు, 62 వేల బెల్టు షాపులేనని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్‌లో

## డజను మంది సీఎం అభ్యర్థులు..

**వారిలో ఒక్కరూ గెలవరు : సీఎం కేసీఆర్**

- ఆ పార్టీకి ఓటేస్తే నిండా మునుగుతారు
- మళ్లీ మేమే.. గతంలో కన్నా ఎక్కువ సీట్లొస్తాయి
- బీఆర్ఎస్ కష్టం బూడిదలో పోసిన పన్నీరు కావొద్దు
- ఈసారి గిరిజనబంధు కూడా అమలు చేస్తాం
- మార్పు రావాలి అంటే మధిరలో భట్టిని మార్చాలి
- ఉమ్మడి ఖమ్మంలో పదికి పది సీట్లూ బీఆర్ఎస్‌వే





యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దళితబంధు లాంటి పథకం గురించి ఆ పార్టీ ఆలోచించలేదని కేసీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీటికి కటకట ఉండేదన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా తమ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుండడంతో సాగునీరు సమృద్ధిగా అందుతోందని చెప్పారు. రేవంత్ చెప్పినట్లు 3 గంటల కరెంటుతోనే భూమి తడవాలంటే 10హెచ్‌పీ మోటా ర్లు పెట్టాలని ఎద్దేవా చేశారు.



## ముంబయి 26/11 దాడులకు 15 ఏళ్లు

- ఇజ్రాయెల్ కీలక నిర్ణయం
- ఉగ్రసంస్థగా లష్కర్-ఈ తోయిబా గుర్తించింది.
- ఢిల్లీలోని ఇజ్రాయెల్ ఎంబసీ ఈ విషయాన్ని వెల్లడి
- మృతుల్లో భారతీయులతో పాటు మరో 14 దేశాలకు చెందిన పౌరులు
- ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులు

## తెలంగాణని అప్పుల పాలు చేశారు



- కేసీఆర్ సర్కార్ అవినీతిపై విచారణ జరిపిస్తాం
- నీళ్లు, నిధులు, నియామకాల.. తెలంగాణ ఆకాంక్ష నెరవేరలేదు
- మిగులు బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు
- అక్షరాస్యతలో నేషనల్ యావరేజ్ కంటే తెలంగాణ వెనుకబడింది
- కేసీఆర్ ఎన్నికల హామీ 3,116/- నిరుద్యోగ భృతి ఎక్కడ?
- కేసీఆర్ హయాంలో 6వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు

హైదరాబాద్

తెలంగాణని సీఎం కేసీఆర్ అప్పుల పాలు చేశారని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఆమె ఆందోళ వ్యక్తం చేశారు. మంగళవారం నాడు జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ..."ఎన్నికల ప్రచారంలో నా మొదటి సమావేశం ఇది. జూబ్లీహిల్స్ నియోజ కవర్గంలో ఎడ్యుకేటెడ్, ప్రొఫెషనల్స్‌తో పాటు అన్ని సెక్షన్స్ ఉంటాయి. తెలంగాణలో ఈ ఎలక్షన్స్ చాలా ముఖ్యమైనవి. ఈ ఎలక్షన్స్ ప్రాముఖ్యత ప్రజలకు తెలపాలి.



## కాంగ్రెస్ నేతలకు బంపర్ ఆఫర్ ఇస్తున్నా

- ఎగిరెగిరి మాట్లాడుతున్న ఆ పార్టీ నేతలకు.. ఓటుతో గురిచూసి వాతపెట్టాలే
- తెలంగాణలో బీదాబిక్కి రైతులు ఉన్నారు
- మూడు గంటలు కరెంట్ చాలు అని రేవంత్ రెడ్డి అంటున్నడు
- రైతుబంధు వద్దు, పట్వారీ వ్యవస్థ కావాలని అంటున్నారు.
- 'కేసీఆర్‌కు తెలంగాణ మీద ఉండే ప్రేమ.. రాహుల్ గాంధీ, మోడీకి ఉంటదా?
- కాంగ్రెసోళ్లు ధరణి ఎత్తేస్తామంటున్నరు.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

సిరిసిల్ల

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ నేతలకు బంపర్ ఆఫర్ ఇచ్చారు. సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ రోడ్డు షోలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ఛలోక్తులు విసిరారు. 'తెలంగాణలో 24 గంటల కరెంటు కనిపిస్తలేదన్న

## 'ఓట్ల'గాలం

ప్రతీ ఒక్కరిని పలకరిస్తూ..

ముప్పై తారీఖు ఊళ్లె ఓట్లున్నయ్..

వచ్చి మన పార్టీకే ఓటు వేయాలే'

అన్నా.. అక్కా అంటూ..

కార్యకర్తల ద్వారా 'టచ్'లోకి..

కరీంనగర్‌రూరల్:

'అన్నా.. మంచిగున్నవానే.. ఈ ముప్పై తారీఖు ఊళ్లె ఓట్లున్నయ్.. గుర్తుంది కదా..? జరంత తప్పకుండా అందరూ రావాలే. వదినను కూడా తీసుకుని రండ్రి. అందరూ మనపార్టీకే ఓటు వేయాలే. మనోళ్లను గెలిపించుకోవాలే. ఎంత పనిఉన్నా కొంచెం పక్కనపెట్టుకుని ముందే రావాలే. రానూపోను ఖర్చులు మేమే భరిస్తాం. అవసరమైతే ముందుగాలనే పేమెంట్ కొడతాం.. ఇంతకీ.. నీది ఫోన్‌పేనా..? గూగుల్ పేనా..? అన్నా..' అంటూ.. జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి




## రైతులను విలన్‌లుగా చూపొద్దు

- పంజాబ్ ప్రభుత్వంపై సుప్రీం ఆగ్రహం
- పంట వ్యర్థాలను వారు కాల్చడానికి చాలా కారణాలు ఉండొచ్చు.. కానీ దానిని అరికట్టడానికి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు
- పంటవ్యర్థాలు కాల్చడాన్ని అరికట్టాల్సింది ప్రభుత్వాలే
- ప్రభుత్వమే ప్రోత్సహకాలు ప్రకటించవచ్చు కదా..?





## రెడ్ల రేపాకలో ఫుల్ జోష్ లో దూసుకుపోతున్న కాంగ్రెస్ ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 21యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి ఎంపిటిసి నోముల మల్లేష్ యాదవ్ ల ఆధ్వర్యంలో శివాలయం నుండి బొడ్రాయి వరకు భారీ ర్యాలీ నిర్వహించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సమావేశంలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు,తర్వాత గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని చేయి గుర్తు మీద ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని,అనిల్ కుమార్ రెడ్డికి ఈ ఒక్క అవకాశం ఇద్దామని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి,మారగోని నరసింహ మల్లికార్జున్,గాడిపెల్లి యాదయ్య,జానకి రాములు అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత
## అందజేసిన ఏ జేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 21యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామంలో రాత్రి అకాల మరణంతో బండారు సాయమ్మ,మరణించారు,వారి కుటుంబన్నీ పరామర్శించిన ఏ జే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏలిమినేటి జంగారెడ్డి ఏ జే ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో వారి కుటుంబానికి 10,000/ వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు,ఈ కార్యక్రమంలో ఏ జే ఆర్ టీం సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జయహెూ విష్ణు అన్న విష్ణువర్ధన్ రెడ్డి వందల మందితో బ్రాహ్మారథం పడుతూ స్వాగతం పలికిన
### భైరంపల్లి, రేగడి చిల్కమర్రి గ్రామ ప్రజలు

కొత్తూరు వార్త మిర్రర్ నవంబర్ 21ఈరోజు కొందుర్గు మండలంలోని భైరం పల్లి, రేగడి చిల్కమర్రి గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యం లొ బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.భైరంపల్లి, రేగడి చిల్కమర్రి గ్రామ ప్రజలు విష్ణువర్ధన్ రెడ్డి గారికి ఘనస్వాగతం పలకడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూనన్ను ఆశీర్వధించి దీవించండి మీకు సేవకునిగా పని చేస్తాను అని అన్నారు.గతంలో ఎన్నో పార్టీ లకు అవకాశం ఇచ్చారు ఒక్క అవకాశం ఇవ్వండి మీకు సేవకుని గా పనిచేస్తానని అన్నారు.కమలం పువ్వు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈయొక్క కార్యక్రమం లొ బిజెపి సీనియర్ నాయకులు విజయ్ బాస్కర్ గారు,నర్సింహా రెడ్డి గారు,మోహన్ సింగ్ గారు, ఆకుల ప్రదీప్ గారు, శ్యామ్ సుందర్ రెడ్డి గారు, గణేష్ గారు,కోడిచర్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి గారు,పసుల నర్సింహా యాదవ్ గారు, బోయ అశోక్ గారు,వెంకట్ రెడ్డి గారు, రవి గారు,నరేందర్ రెడ్డి, అనిల్, భరత్, మరియు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## గోపరాజుపల్లి లో కుంభం
## గెలుపు కోసం భారీ బైక్ ర్యాలీ ఇంటింటి ప్రచారం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 21యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మిత్రపక్షాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు, ఇంటింటికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను వివరించారు,చేతి గుర్తుకు ఓటు వేసి అనిల్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సలిగంజి బిక్షపతి,ఉప సర్పంచ్ ఏనుగుల ఐలయ్య,ఎంపీటీసీ లలిత బాబురావు,సలిగంజి నరసింహ,సిపిఐ కార్యదర్శి సలిగంజి కృష్ణ కుమార్,యూత్ అధ్యక్షుడు సంగిశెట్టి రమేష్,నాయకులు పాలకూర మల్లేశం, పులగూర్ల లింగారెడ్డి, రుద్రపల్లి గోరయ్య మంటి పల్లి నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 12 వార్డులో బిజెపి ప్రచారం జోరు
## కల్వకుర్తి గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయం
### కౌన్సిలర్ సుందురి శేఖర్. బిజెపి యువజన నాయకుడు జేజ్జయిలా గిరి

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 21బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి గెలుపు కోసం 12 వార్డులో జోరుగా ప్రచారం కౌన్సిలర్ సుందూరి శేఖర్, ఆధ్వర్యంలో బిజెపి మ్యానిఫెస్టోను ఆమనగల్లు మున్సిపాలిటీ ప్రజలకు వివరిస్తూ తల్లోజు ఆచారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి గెలిస్తేనే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ యువ నాయకుడు జేజ్జయిల గిరి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ఆరు గ్యారంటీ స్కీములు వివరిస్తూ బీర్ల ఐలయ్య చేయ్యి గుర్తుకు ఓటు వేయమని తిమ్మాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజు ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం ఆరు గ్యారంటీ స్కీమ్స్ లు వివరిస్తూ మొదటి నెంబర్ పై ఓటు వేసి గెలుపించాలని గ్రామ కాంగ్రెస్ సభ్యులు ప్రచారం చేయడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొడ్డటి ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కోస్న కిష్టయ్య, సీనియర్ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి,ఉప సర్పంచ్ తోల్పునూరి అంజయ్య గౌడ్,దీగోజు నర్సింహ చారి, తుమ్మల నరెందర్ రెడ్డి, కోస్న మల్లేషం, కోస్న లక్ష్మయ్య, సిలువేరు అంజయ్య, నోముల లక్ష్మినర్సింహ రెడ్డి, నోముల అంజిరెడ్డి,తోటకూరి మల్లయ్య,తోటకూరి సంధ్య మల్లేష్,బొంత మల్లయ్య,మేడోజు శ్రీనివాసా చారి,నోముల విఠల్ రెడ్డి, దేవరాజు గోపయ్య,కోస్న నరేష్, బొంత యాదయ్య, వేముల సైదులు, బట్టు యాదయ్య తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.



## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆరు గ్యారంటీలను వివరిస్తూ బీర్ల ఐలయ్య చేయ్యి గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం నిర్వహించిన కాంగ్రెసు పార్టీ
### "సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఆధ్వర్యంలో ప్రచారం"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కేంద్రంలో రాంనగర్ కాలనీలో మంగళవారం రోజు సర్పంచ్ జన్నాయికోడే నగేష్ ఆధ్వర్యంలో కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రపక్షమైన సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గడపగడపకు తిరుగుతూ ప్రతిఒక్కరు ఓటర్లను కలుస్తూ కాంగ్రెసు పార్టీ ఆరు గ్యారంటీలను వివరిస్తూ బీర్ల ఐలయ్య చేయ్యి గుర్తుపైన ఓటువేసి గెల్పిచాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నా కాంగ్రెసు పార్టీ, సిపిఐ పార్టీల నాయకులు, కార్యకర్తలు. ఈ ప్రచారకార్యక్రమంలో పాల్గొన్నవారు జన్నాయికోడే నగేష్, జన్నాయికోడే యుగేందర్, సుల్తాన్ పురుషోత్తం నేత,పాశం అనంత రెడ్డి, మొలుగురీ ఉపేందర్ గుప్తా, రాంబాబు,తొండల అనిల్, నరేష్,కిరణ్, రాజు తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.



## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బీ.ఆర్.ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : మండల కేంద్రానికి చెందిన సీనియర్ బీ.ఆర్.ఎస్ నాయకులు కోరే కనకయ్య,కోరే యాదయ్య, కోరే సత్తయ్య,కందారపు వీర స్వామి,మజ్జిగ నరసయ్య, మజ్జిగ శ్రీనివాస్,పెద్దింటి అంజిరెడ్డి, బండారు కనకయ్య,బొక్క మధు లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది...ఈ కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశ్,నాయకులు ఎద్దు వెంకన్న,పైళ్ల దామోదర్ రెడ్డి,వరికుప్పల శేఖర్ జెట్ట సురేందర్ కోరే పాండు,కానుగంటి శ్రీశైలం,బండ శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## జన ప్రభంజనం మధ్య కొనసాగిన బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండల కేంద్రంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం జన ప్రభంజనం మధ్య కొనసాగింది. ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు,యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆండెం సంజీవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు యెల్లంల సంజీవరెడ్డి.



## ఆత్మకూరు(ఎం)మండలంలో
## బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ ముమ్మర ప్రచారం

ఆత్మకూరు(ఎం)మండలంలో మంగళవారం రోజు బిజెపి అభ్యర్థి పడాల. శ్రీనివాస్ మాట్లాడుతూ.. అమ్మలు,అన్నలు,అక్కలు,చెళ్ళలు ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోండి కాంగ్రెస్,బిఆర్ఎస్ వాళ్ళు 100 సంవత్సరాలు పాలించిన పేద్దలు పేదల కోసం అని చెప్తూనే వుంటారు. కాని పేదల పరిస్థితి మారదు వాళ్ళ బతుకులు మారవు ఎందుకంటే వాళ్ళ వునికిని వాళ్ళు కాపాడు కోవడం కోసం ఉచిత హామీలతో మీరు అక్కడే వుండే పతకాలు పెడతారు, వాళ్ళు మాత్రం కోటీశ్వరులై గద్దె నెక్కి మిమ్మల్ని బానిసలు చేస్తారు. ఆలోచించండి.రైతులకు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తది. వ్యవసాయానికి ఉపయోగించే దుక్కి మందులు, యూరియాలకు సబ్సిడీపై అందిస్తున్నది బిజెపి కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం,రేషన్ కార్డులు గల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఉచితంగా ఆరు కిలోల బియ్యం, కరోనా వ్యాక్సిన్ ఉచితంగా అందించినది కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం అని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ తామర పూవ్వు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. బొట్టు అబ్బయ్య, తడిసిన మల్లారెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి,బండి ఉప్పలయ్య,బండారి సత్యనారాయణ, గజరాజు కాశీనాథ్,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## లికాంగ్రెసు పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య చేయ్యి గుర్తుకు ఓటు వేయాలని నృత్యాలతో ఆకట్టుకున్న కళాకారుల బృందం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : ఆత్మకూరు(ఎం)మండలంలోని గ్రామాల్లో మంగళవారం రోజు కాంగ్రెసు పార్టీ కళాబృందం ఆటపాటలతో బీర్ల ఐలయ్య చేయ్యి గుర్తుకు ఓటు వేయాలని గ్రామాల్లోని ప్రజలకు వివరిస్తూన్న కళాబృందం సభ్యులు.



## బిఆర్ఎస్,కాంగ్రెసు నుండి సిపియంలో చేరికలు
### "సిపిఎం పార్టీని బలోపేతం చేయాలి"
### "ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్"

ఆత్మకూర్ (ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీని ఆత్మకూరు(ఎం) మండలంలో బలోపేతం చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పల్లెర్ల గ్రామ సిపిఎం శాఖ సమావేశం గుండెబోయిన స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని కాంగ్రెసు పార్టీకి చెందిన సంఘపాక అరుణ, స్వామి,బిఆర్ఎస్ యువజన నాయకులు కొమ్ము సంపత్ సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం గ్రామ శాఖ కార్యదర్శి గుండెబోయిన స్వామి సమక్షంలో సిపిఎం పార్టీలో చేరారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరామని తెలిపారు.నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు,మాజీ వంటిపెంటి గోపాల్ రెడ్డి,నాయిని రాంరెడ్డి,ఎస్కె హామీద్, గోపాల్,ఎల్లయ్య పాల్గొన్నారు.



## సదర్ పండుగ వేడుకల్లో పాల్గొన్న బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం సోలిపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున యాదవ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ పండుగ వేడుకల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు బీర్ల ఐలయ్యకు శాలువతో సన్మానించారు.



## భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి
## నర్సింహారెడ్డి సతిమని దశదినకర్మలో పాల్గొన్న జడ్పీ చైర్మన్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ నవంబరు 21 : యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో భువనగిరి మాజీ శాసనసభ సభ్యులు కొమ్మిడి నరసింహారెడ్డి సతీమణి దశదిన కర్మలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , బ్రాహ్మణపల్లి వాస్తవ్యులు భూపాల్ రెడ్డి మరియు దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.



## రేగ కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మణుగూరు టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి.ప్రభాకం రావు సారధ్యంలో ప్రారంభమైన రెండో విడత ఇంటింటి ప్రచారం

మణుగూరు, వార్తా మిర్రర్,నవంబర్ 21 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో పినపాక నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదంలో నడిపించి సబ్బండ వర్ణాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించిన పినపాక శాసన సభ్యులు బి ఆర్ యస్ అభ్యర్థి రేగ కాంతారావు గెలుపును కాంక్షిస్తూ మణుగూరు టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి. ప్రభాకర రావు నేతృత్వంలో రెండో విడత ప్రచార కార్యక్రమం మంగళ వారం సాయంత్రం ప్రారంభమైంది.. రేగ కాంతారావు గెలుపును కోరుతూ సింగరేణి గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం లో పాల్గొన్నారు.. కెసీఆర్ పాలన ద్వారానే సింగరేణి కి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మరో మారు కెసీఆర్ పాలన ను ఆశీర్వదించాలని ఏరియా టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి. ప్రభాకర రావు కాలనీ ఏరియా లోని ప్రతి ఇంటికీ ఎన్నికల మ్యానిఫెస్టో ను అందించారు.. అన్నపూర్ణ పథకం ద్వార పేదలందరికీ సన్న బియ్యం, ఆసరా పెన్షన్ 5016 కు పెంపు, దివ్యాంగులకు 6 వేల రూపాయలు, రైతు బంధు 16000, మహిళ సమాక్యా లకు సొంత భావనాలు, గ్యాస్ సిలిండర్ ధర 400 రూపాయలకు అందచేత, సౌభాగ్యా లక్ష్మి కింద మహిళలకు 3000 రూపాయలు అందుచేత, కెసీఆర్ ఆరోగ్య రక్ష కింద 15 లక్షల రూపాయలు లాంటి ఎన్నో ఎన్నెన్నో సంక్షేమ పథకాలు రానున్న కెసీఆర్ పాలన ద్వార అందనున్నాయని ప్రతి ఒక్కరూ కూడ కారు గుర్తుకు ఓటు వేసి రేగ కాంతారావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అయన ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవుఫ్, బ్రాంచి నాయకులు వీర భద్రయ్య, కాపా శివాజి, యస్ వి యస్ యన్ వర్మ, సి హెచ్ వెంకటేశ్వర రెడ్డి, బానోత్ కృష్ణ, మునిగెల.రమేష్,అశోక్ టంగుటూరి శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్వర్లు అన్ని గనుల, డిపార్ట్ మెంట్ ల ఫిట్ సెక్రటరి లు, ఫిట్ కమిటి సభ్యులు,బి ఆర్ యస్ నాయకులు కీసర శ్రీనివాస రెడ్డి, కలగూర శంకర్, కిట్టు, సీతారామ రాజు, షబీనా బృందం, మహేష్, విజయ్ అభిమానులు పాల్గొన్నారు



## మహిళలను గౌరవించే బిజెపి పార్టీని గెలిపిద్దాం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 21.మట్టెలు, మంగళ సూత్రాలు తీయించిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం176 బూత్ కమిటీ ఆధ్వర్యంలోధర్మపురి అరవింద్ అన్న గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది.ఉద్యోగ అర్హత పరీక్షలు టెట్,గ్రూప్1,2,3,4 రాయడానికి వెళ్లినప్పుడుమన అక్కచెల్లెళ్ల, ఆడబిడ్డలమట్టెలు మంగళ సూత్రాలు తీయించి అవమానపరిచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దదించాలని,మహిళలకు అపారమైన గౌరవం అందిస్తున్న మోడీ ప్రభుత్వంలొ 33% రిజర్వేషన్,భేటీ బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఉపయోగం పొందుతున్నాం.,అలాగే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తేపుట్టిన ఆడబిడ్డకు 2 లక్షల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్,ఉజ్వల పథకం వినియోగదారులకు ఏడాదికి నాలుగు సిలిండర్లు ఉచితంగా అందిస్తారు,బీడీ కార్మికులకు ప్రత్యేకంగా 500 పడకలహాస్పిటల్ నిర్మాణం చేపడుతాం.ప్రతి ఇంటింటికి తిరుగుతూ మహిళలంతా ఆశీస్సులు అందించ కమలం పువ్వుకు ఓటేసి గెలిపించాలని కోరడం జరిగింది...భరతమాత ముద్దుబిడ్డైన ధర్మపురి అరవింద్ ని మనమంతా గెలిపించుకోవాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు గిన్నెల అశోక్,మునిసిపల్ కౌన్సిలర్ రుద్ర సుజాత శ్రీనివాస్,తిరుమల వాసు,జక్కుల ప్రవీణ్ కుమార్, కటకం వినయ్, కొమ్మనపల్లి రాజేందర్దికొండ మమత,మచ్చ సౌజన్యశాంత,శ్యామల, మచ్చ నిరూపనిర్మల,ములుక విష్ణు, కటకం మణికంఠమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బీడీ కార్మికులకు ఎంపీఅరవింద్ చేసింది ఏమీ లేదు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి,నవంబర్ 21.అనేక సమస్యలతో అధికంగా నష్టపోయి సంక్షోభానికి గురైన ఏ ఒక్క రోజు స్థానిక పార్లమెంట్ సభ్యునిగా కృషి చేసింది లేదని సిపిఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి సుతారి రాములు విమర్శించారు.మంగళవారం రోజు జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని సి ప్రభాకర్ భవన్లో జరిగిన సిపిఐ జనరల్ బాడీ సమావేశం లో మాట్లాడుతూ నిజామాబాద్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా అరవింద్ సంజయ్ లు అత్యధికంగా మహిళ బీడీ కార్మికుల ఓట్లతో గెలిచారని వారి సంక్షేమం మరిచారని పేర్కొన్నారు బీడి పరిశ్రమ సంక్షోభంలో ఉన్న పట్టించుకోలేదని సమస్యలు హక్కులు కాలరాసారని విమర్శించారు ప్రధానంగా బీడీ కట్టలపై డేంజర్ గుర్తులు పెట్టి జీఎస్టీ విపరీతంగా పెంచి వీరి సంక్షేమం నాకు తూట్లు పొడిచారని దుయ్యబట్టారు. బీడీ స్కాలర్షిప్లు కార్మిక ఇళ్లకు ఆర్థిక సాయం వివిధ వ్యాధులకు ఇచ్చే ఆర్థిక నిధులు ఇవ్వడం లేదన్నారు. ఈపీఎఫ్ సంక్షేమ బోర్డు నుండి కనీస పెన్షన్ 3000 రూపాయలు పెంచలేదని వీటి పరిశ్రమలను బంధు చేయడానికి వివిధ ఆకాంక్షలు విధించి సిగరెట్ కంపెనీలకు దార దత్తం చేశారన్నారు.పేదలకు రేషన్ కార్డులు లేవని ఇళ్ల స్థలాలు నిర్మాణం కు ఆర్థిక సాయం ఇవ్వడం లేదని బీసీ దళిత బంధు పథకాలు టిఆర్ఎస్ కార్యకర్తలకే దక్కిందన్నారు. నిత్యవసర వస్తువులు ధరలు పెంచి గ్యాస్ కరెంటు చార్జీలు పెంచి సామాన్య మధ్యతరగతి పేదలను నష్టపరిచారని అందుకే కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ లను కార్మిక ఉద్యోగ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వాలను ఓడించాలని ప్రజలను కోరారు.సిపిఐ బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జువాడి నర్సింగ్ రావు ను ఆది శ్రీనివాసలను గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారుఈ సమావేశంలో సిపిఐ కార్మిక సంఘ నేతలు మర్రి వెంకటస్వామి వెన్న సురేష్ సుతారి రాములు ఎండి ముఖరం, ఎండి ఉస్మాన్, మునుగోరి హనుమంతు ఎన్నం రాద, రాంబాబు కాంగ్రెస్ పార్టీ నేతలు కృష్ణారావు తదిరులు పాల్గొన్నారు.



## స్వతంత్ర అభ్యర్థి పాల్వంచదుర్గ విస్తృత ప్రచారం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నవంబర్ 21(వార్త మిర్రర్):పినపాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ అశ్వాపురంలో గల ప్రైవేట్ పాఠశాలలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వంచ దుర్గ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో తక్కువ జీతానికి పని చేస్తూ కుటుంబ పోషణ భారంగా ఉన్న ఉపాధ్యాయులందరికీ ఉచిత వైద్యం , వారి పిల్లలకు ఉచిత విద్య, అర్హులైన ఉపాధ్యాయులందరికీ గృహాలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు కార్యకర్తలు, ధనబలం లేదన్నారు. మీరందరూ గెలుపు కోసం కృషిచేసి రోడ్ రోలర్ గుర్తు పై ఓటు వేసి తనని గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు.ఓటు కి నోటు తీసుకోని ఐదు సంవత్సరాలపాటు భవిష్యత్తును తాకట్టు పెట్టొద్దని ఆమె కోరారు. ఇతర పార్టీలు డబ్బులు ఇస్తే తీసుకోని మీ అభివృద్ధికు పాటుబడే తనకి ఓటు వేయాలి అని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రవి, తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండలం బిజెపిలో భారీగా చేరికలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 21రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన 30 మంది యువకులు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువ మోర్చా మండల అధ్యక్షులు రాజనాల మధు కుమార్ మరియు మూగల రవితేజ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెస్ నుండి భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి...ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల పట్టణానికి చెందిన 75 మంది యువకులు మహిళలు కాంగ్రెస్, బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన భోగ శ్రావణి. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు,అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్,రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు,రాయికల్ పట్టణ అధ్యక్షులు కల్లెడ ధర్మపురి,బొడ్డుపెల్లి నాగరాజు,అనిల్,అక్షయ్, విజయ్,రవి,మహేందర్,రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## 60 ఏళ్ల కాంగ్రెస్ దోపిడీ వద్దు 10 ఏళ్ల బి ఆర్ ఎస్ అభివృద్ధే ముద్దు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, బన్నే శేఖర్

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 2160 ఏళ్ల కాంగ్రెస్ పాలన మాకు వద్దు పదేళ్ల బి ఆర్ ఎస్ అభివృద్ధి మాకు కావాలి అని శంకర్ నాయక్ బన్నే శేఖర్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ ఇంటింటి ప్రచారం చేస్తూ బి ఆర్ ఎస్ మ్యానీఫెస్టో గురించి వివరిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, మధు, రాకేష్, శ్రీశైలం, శివ, జగన్, విఠాయిపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధిని చూసి ఓటు వేయాలి బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్: ఇబ్రహీంపట్నం ప్రజలు నియోజకవర్గ అభివృద్ధిని చూసి మీ యొక్క అమూల్యమైన ఓటును వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గం పరిధిలోని ఇంజాపూర్, మునుగనురు, తొర్రూర్, బ్రాహ్మణపల్లి, తుర్కయంజాల్, రాగన్నగూడ గ్రామాలలో నాయకులు, కార్యకర్తలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికలలో బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రసాదించిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగపరచుకోవాలని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు ప్రజలలో కలిసే వ్యక్తి కావాలో నియోజకవర్గ అభివృద్ధి ప్రజల కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు అహర్నిశలు పనిచేసే వ్యక్తి కావాలో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఇప్పటివరకు 3 వేల కోట్లతో అభివృద్ధి చేశామని, ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ యొక్క సంక్షేమ పథకాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు మొదలైన పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న దళితుల భూములను వారికే ఇవ్వడం జరిగిందని, తద్వారా ప్రతి కుటుంబంలో రూ .70 నుంచి 80 లక్షల విలువచేసే భూములు వారి సొంతమయ్యాని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వంగేట్టి లక్ష్మారెడ్డి, డిసిసిబి ఉపాధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, మున్సిపాలిటీ అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కౌన్సిలర్లు స్వాతి అమరేందర్ రెడ్డి, సంగీత మోహన్ గుప్తా, కొంద్రు మల్లేష్, నాయకులు బల దేవ రెడ్డి, లక్ష్మ రెడ్డి, విజయానంద రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, గౌతమ్ రెడ్డి, బొక్క రవీందర్, చెవుల దశరథ, కొంద్రు శ్రీనివాస్, రాజి రెడ్డి, కొంత%శీ% యాది రెడ్డి, మేతరి శంకర్, గౌనీ వినోద్, కొత్త కురుమ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## .సంజయ్ అన్న గెలుపు కోసం గడపగడపకు ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 21. కోరుట్ల పట్టణ 15 వార్డులో భీముని దుబ్బవాడలో కోరుట్ల నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ గెలుపు కొరకు స్థానిక కౌన్సిలర్ ఆడేపు కమల మధు ఆధ్వర్యంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ,బి ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని, కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## విద్యార్థులు పంపిన రాఖీ కి ఇస్రో అపూర్వ స్పందన

### విద్యార్థుల కృషి ప్రశంసనీయం గంగుల నరేశం విద్యాధికారి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 21. ఇటీవల రాఖీ పౌర్ణమి పండగ ను పురస్క రించుకొని.పట్టణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీ ని ఇస్రో ఛైర్మన్ మరియు చంద్రయాన్ గ్రూపు సభ్యులకు పంపి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇస్రో బెంగుళూర్ వారు విద్యార్థులు పంపిన రాఖీ ని స్వీకరించి జిల్లా పరిషత్ బాలిక ల ఉన్నత పాఠశాలకి వారి ప్రతి స్పందన ను తపాలా శాఖ ద్వారా అందజేశారు. పై విష యాన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గడిల భూపతి తెలియజేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధన సంస్థ బెంగుళూరు వారు పట్టణ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి విద్యార్థినీ విద్యార్థులు భవి ష్యత్తులో అంతరిక్ష పరిశోధకు లు గా ఎదిగి భారతీయ అంత రిక్ష పరిశోధనకు నాయకత్వం వహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల కి దిన చర్య ( డైరీ ) పుస్తకము, చంద్రయాన్ 3 లాండింగ్ చిత్రములు మరియు ఇస్రో చేసిన పరిశోదన కరపత్రము లు అందజేశారు. ఈ సందర్భ గా మండల విద్యాధికారి గంగుల నరేశం పాఠశాల విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.విద్యార్థుల కృషి ప్రశంసనీయమన్నారు.ఈ కార్య క్రమంలో పాటశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు చావ్లా లక్ష్మినారాయణ,చందా నాగ రాజు విద్యార్థులు మను జ్యోతి కీర్తన,ఇందు ప్రియ,నందిని. రమణి,ఉష శ్రీ మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న నాదర్గుల్ మహిళలు

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి–మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని నాదర్ గుల్ లో సుమారు 150 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటిలకు ఆకర్షితులై మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ బీఅర్ఎస్ లు రెండు జూటా పార్టీలే మాయమాటలు నమ్మి మోసపోవద్దు

### ఆడబిడ్డగా మీ ముందుకు వచ్చాను ఆశీర్వదించండి బీజేపీ పార్టీ అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి

వార్త మిర్రర్: జగిత్యాలజిల్లా : నవంబర్ 21:: తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ బీఅర్ఎస్ లు రెండు జూటా పార్టీలేనని బిజెపి పార్టీ అభ్యర్థి డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి చల్ గల్ గ్రామాల్లో బిజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ప్రజలకు కాంగ్రెస్, బీఅర్ఎస్ పార్టీలు చేస్తున్న మోసలను వివరించేందుకే మీ చెంతకు విచచేశానని ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో ఓట్ల సమయంలో జూటా పార్టీలను కాకుండా మీ కోసం పనిచేసే వారికి మీ సంక్షేమం అభివృద్ధి కాంక్షిచే పార్టీకే ఓటు వెయ్యాలని నలభై ఏళ్లుగా రాజకీయం చేస్తున్న జీవన్ రెడ్డి అనేక పదవులు అనుభవించి ప్రస్తుతం ఎమ్మెల్సీ పదవికాలం ఉన్న పోటీ శాసనసభ కు మళ్లీ పోటీ చేస్తున్న ఆయనకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు కేవలం వడ్ల కుప్పల పై కూర్చొని మాట్లాడ్డం కాదన్నారు పట్టభద్రుల గురించి ఏనాడూ సభలో మాట్లాడలేదని ఒక్క ధర్నా నిర్వహించలేదన్నారు అలాగే బీఅర్ఎస్ పార్టీ కూడా తక్కువేం కాదని ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తుందన్నారు దళిత, బిసి బంధు డబుల్ బెడ్ రూం గృహాలు వడ్డీ లేని రుణాలు తరుగు పేరుతో దోపిడీకి పాల్పడుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. బుటకపు హామీలు అబద్దాలతో మరోసారి అవకాశం వస్తున్నారని ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు రెండు ప్రభుత్వాల పనితీరు ప్రజలు గమనించాలని కోరారు బీజేపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఐకేపి సెంటర్ ల అభివృద్ధి చేయడంతో పాటుగా ధాన్యం కొనుగోళ్లలో తరుగు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు అంతకు ముందు బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ రావు రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి గార్లు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించారు బిజెపి అభ్యర్థి కి ఓటు వేసి గెలిపించారుఈ కార్యక్రమం లో రూరల్ మండల అధ్యక్షులు నలవాల తిరుపతి జిల్లా చేనేత కన్వీనర్ కొక్కుల గణేష్ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కు గంగాధర్ జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి అర్బన్ మండల ఇన్చార్జ్ జున్ను రాజేందర్ మండల ఉపాధ్యక్షులు ముంజాల శేఖర్ గౌడ్ తాటిపల్లి ఎంపీటీసీ పూదరి శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు బొమ్మ కంటి గంగాధర్ మల్లన్న శేఖర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజిరెడ్డి జనసేన కార్యకర్తలు నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# పతి గెలుపు కోసం సతి ప్రచారం

## కాటన్ మిల్లులో ఇంటింటా ప్రచారం

## చేసిన కసిరెడ్డి నారాయణ రెడ్డి సతీమణి మాధవి

ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 21అమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని కాటన్ మిల్లులో కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని గెలిపించాలని ఆయన సతీమణి మాధవి రెడ్డి ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రతి ఓటర్ కు వివరిస్తూ చేయి గుర్తుకు ఓటు వేసి కసిరెడ్డి నారాయణ రెడ్డి ని భారీ మెజారిటితో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్య. మాజీ ఎంపీటీసీ సభ్యుడు గుర్రం కేశవులు. మాజీ ఎంపీటీసీ ఖాదర్ ఖాద్రి. ఎంఎ ఖలీల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కాంగ్రెస్ నాయకులు శివలింగం జేఏసీ. రాగ్యా నాయక్. పాలది శ్రీను. మహేష్. శ్రీకాంత్ గౌడ్. సరళ. స్వప్న. ఉమ.అరుణ.నిర్మల. తదితరులు ఉన్నారు



# కోరుట్ల పట్టణంలో బిజెపి శ్రేణులు ఇంటింటి ప్రచారం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 21ఈరోజు కోరుట్ల శక్తి కేంద్ర టౌన్ ఇన్చార్జి ముల్క ఆంజనేయులు 140 బూత్ అధ్యక్షులు పోతుగంటి రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూ కోరుట్ల ధర్మపురి అరవింద్ ఎమ్మెల్యే అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



# జగిత్యాల నియోజకవర్గం లో

# నాయకులకు తలనొప్పిగా మారిన జంపు జలానీలు

## పూట పూటకు పార్టీ మారుతున్న

## నాయకులు దిక్కుతోచని స్థితిలో నేతలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 21జగిత్యాల నియోజకవర్గంలో నాయకులకు తలనొప్పిగా మారిన జంపింగ్ వలసలు, కార్యకర్తలను కాపాడుకునే దశలో నాయకులు వారికి పదవులు ఆశ చూపో డబ్బులు ఆశ చూపో పార్టీలు మారకుండా చూస్తున్న వైనం మనం ప్రతిరోజు చూస్తూనే ఉన్నాము. జగిత్యాల నియోజకవర్గంలో బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు నువ్వా నేనా అనే స్థితిలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా ఎగిరేది మా జెండే అని బీఆర్ఎస్ నాయకులు, ఈసారి 45 ఏళ్ల చరిత్ర తిరగరాసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తామని కాంగ్రెస్ శ్రేణులు, ఈ రెండు పార్టీల వాళ్లు చెప్పేటి వన్ని అబద్ధపు హామీలను ప్రజలు నమ్మేస్థితులు లేరని, ధర్మం కోసం దేశం కోసం, అవినీతి ని అంతం చేసే బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి వారు ప్రచారం చేస్తున్నారు. చివరకు జగిత్యాల నియోజకవర్గంలో ఏ పార్టీ జెండా ఎగరవేస్తుందో కొద్ది రోజుల్లో తెలిసిపోతుంది.



# బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల వన్నీ మాయ

# మాటలే: రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు జహీదా ఖాన్

శంకర్‌పల్లి: నవంబర్ 21: ( వార్త మిర్రర్ న్యూస్): బీజేపీ, బీఆర్ఎస్ నాయకులవన్నీ మాయ మాటలే అని రాష్ట్ర ఎన్నికల పరిశీలకురాలు జహీదా ఖాన్ అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి మైనార్టీ కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సతీమణి జ్యోతి భీమ్ భరత్ తో కలిసి పాల్గొన్నారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ కార్డులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమరోసారి మోసపూరిత హామీలతో గద్దెనెక్కేందుకు ఇరు పార్టీలు ప్రయత్నం చేస్తున్నారని ఈ సారి ఎన్ని కల్లో ఆ పార్టీలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. మండలంలో, మునిసిపల్ లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత మందికి డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇచ్చారో సమాధానం ఇవ్వాలని ఎద్దేవా చేశారు. బూటకపు మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బీజేపీ. బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.గడీల పాలన పోవాలని, ప్రజల వద్దకే పాలన అందించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, బిఆ ర్ఎస్ గెలిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, నాయకులు ఎజాస్, కుమార్, శ్రీకాంత్ ముదిరాజ్, ప్రవీణ్ కుమార్, సుధాకర్ రెడ్డి, శశికాంత్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు నాది హామి

## ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారంలో

## దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె ఎల్ ఆర్

కందుకూరు వార్త మిర్రర్ నవంబర్ 21 : మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి కందుకూరు మండలంలో పలు గ్రామాలలో ప్రచారం చేస్తూ మీకు వచ్చే నెల నుండి ఏ ఇబ్బంది లేకుండా చూసుకుంటా రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలియచేశారు మరియు పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయలు ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ రెండు పర్యాయాలు గా ప్రజలని మోసం చేశాడని ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని దళితులకు ఇస్తా అన్న మూడు ఏకరాలు, ఇల్లులు లేని నిరు పేదలకు డబల్ బెడ్ రూం అని, యువతకు ఉద్యోగాలు,ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి మూడు వేల కలిపిస్తా అని,ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్త అని మైనారిటీ సోదరులను మోసం చేశారని గిరిజనులను కూడా మోసం చేశాడని బీసీ బంధు అని చెప్పి బీసీ లను కూడా మోసం చేశాడని ఇంకా ఎన్నాళ్ళు ఇలా పేద ప్రజలను మోసం చేస్తావని ప్రశ్నిచారు.అదే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నిరూ పేద కుటుంబాల కోసం రేషన్ షాపు వెలితే తొమ్మిది రకాల నిత్య అవసర వస్తువులు వచ్చేవి ఇప్పుడు అవ్వి అయిన ఇస్తున్నవ కెసిఆర్ మా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎలా బ్రతకాలి అని ప్రేష్ణించారు. అలాంటిది మల్ల మా పేద మధ్య తరగతి కుటుంబాలను ప్రజలను ఎలా ఓటు అడగాలనిపిస్తుంది అని అన్నారు.నేను ముప్పై ఐదు సంవత్సరాలనుండి వ్యాపారాలు చేస్తున్నానని నేను వేల మందికి ఉద్యోగాలు కలిపించానని ఇక్కడ నేను సేవ చేయడానికి వచ్చాను కానీ దోచుకోవడాని కాదని,మా కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్ళీ రేషన్ షాపులో తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామని అవ్వీ కూడా సన్న బియ్యం ఇస్తామని రైతు బంధు 15,000 ఇస్తామని,కౌలు రైతులకు కూడా 12,000 రైతు బంధు ఇస్తామని,అలాగే కరెంటు 200 వందల యూనిట్లు ఉచితం గా ఇస్తామని,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా ప్రయాణించే వసతి కలిపిస్తామని,గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తామని ఇలాంటి పథకాలు మీకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చింది అని ఇవి అన్ని గుర్తు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయయవలిందిగా కోరుతున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎనుగు జంగారెడ్డి,సభావాత్ కృష్ణా నాయక్ ,దంతోజు నరసింహా చారీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎల్బీనగర్ లో కోట్లు ఖర్చు పెడుతున్న ఎల్బీనగర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలి

## బిజెపి ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి డిమాండ్



ఎల్బీనగర్ 21 నవంబర్ఎల్‌బీనగర్ నియోజక వర్గంలో అధికార యంత్రాంగం పూర్తిగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మండి పడ్డారు. నోట్ల కట్టలతో ఓట్లు కొనుగోలు చేసేందుకు సుధీర్‌రెడ్డి ప్రయత్నిస్తుంటే, ఆయనకు పోలీసులు, అధికార యంత్రాంగం వత్తాసు పలుకు తున్నారన్నారు. ఎన్నికల వ్యయపరిమితి రూ.40 లక్షలు మాత్రమే ఉండగా, సుధీర్‌రెడ్డికి చెందిన రూ.3 కోట్లు సోమవారం రాత్రి బీయన్‌రెడ్డి నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడి ఇంట్లో దొరికితే, దొరికిన డబ్బులు కేవలం రూ.1.44 కోట్లు మాత్రమేనని, అవి కూడా ఆర్టీసీ కాలనీలో పట్టుబడినట్లు పోలీసులు కట్టు కథను అల్లారని చెప్పారు. ఒక్కో డివిజన్‌కు రూ.3 కోట్ల చొప్పున 11 డివిజన్లకు గాను రూ.33 కోట్లను వెద జల్లడానికి సిద్ధంగా ఉన్న సుధీర్‌రెడ్డిపై అనర్హత వేటు వేయాలని సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని ఫంక్షన్ హాళ్లన్నింటినీ నవంబర్ 30 వరకు బుక్ చ



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 21 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల బిక్షపతి ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది,వారి కుటుంబానికి పెద్దదిక్కుని కోల్పోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 10,000/వేల పదివేల రూపాయలను,కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మాధవరెడ్డి 10,000/వేల పదివేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం,వర్కింగ్ ప్రెసిడెంట్,పలుసం భాస్కర్,కంచి రాములు,వడ్డేమాన్ దేవేందర్,బుగ్గ శ్రీశైలం, జక్క దామోదర్ రెడ్డి, భోగ రమేష్,సంఘుపాక మధు,బుగ్గ మల్లయ్య పర్వతం రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన అదనపు జిల్లా జడ్జి వేణును సన్మానించిన న్యాయవాదులు

మిర్యాలగూడ, నవంబర్ :- 21 (వార్త మిర్రర్ )ఙఙఙ- నూతనంగా మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జిగా బాధ్యతలు చేపట్టిన జి. వేణును మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి వేణు మాట్లాడుతూ కోర్టులలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను సత్వర పరిష్కారం కోసం న్యాయమూర్తులకు న్యాయవాదులు, పోలిసుశాఖ, కోర్టు సిబ్బంది సఅహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమాబాల, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి వి. శ్రీనివాస్, న్యాయవాదులు పి. రవీంద్రరెడ్డి, పవన్ కుమార్, కుమార్ రెడ్డి, వేణుగోపాల్, ఎండి. ఇబ్రాహీం, కె. వెంకన్నలలున్నారు.



# జైపాల్ యాదవ్ గెలుపే లక్ష్యంగా 9వ వార్డులో ఇంటింటికి ప్రచారం

## వార్డు కౌన్సిలర్ సోనా జయరాం నాయక్

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 21ఆమనగల్ మున్సిపాలిటీలోని తొమ్మిదవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కొరకు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ సోనా జయరాం నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో శ్రీకాంత్ కాలనీలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకే ఓటేసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కౌన్సిలర్ సోనా జయరాం నాయక్ .బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఓటర్లను అభ్యర్థించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే మ్యానిఫెస్టోలో ఉన్న ప్రతి ఒక్క సంక్షేమ పథకం అందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా రావు

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి. ప్రస్తుత ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 21నవంబర్ 30న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు డిపాజిట్లు కూడా రావని ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ అన్నారు మంగళవారం వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులు దాదాపు 30 మంది ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా వచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బిజెపి. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మరని వారికి నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన అన్నారు .నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన నన్ను కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్. ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి రైతు అధ్యక్షులు రవి గౌడ్ మాజీ సర్పంచ్ కృష్ణయ్యా తదితరులు పాల్గొన్నారు.



# ఎరువుల విక్రయ డీలర్లు

# ఈ పాస్ మిషన్ల ద్వారా అమ్మకాలు జరపాలి

## లిజిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

మిర్యాలగూడ, నవంబర్ 21:-( వార్త మిర్రర్ )ఙఙఙ- ఈ పాస్ మిషన్ లతో ఎరువుల డీలర్లు అమ్మకాలు జరపాలని నల్లగొండ జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని రైతు వేదికలో మిర్యాలగూడ డివిజన్ స్థాయి డీలర్లకు స్థానిక వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పోరెడ్డి నాగమణి మిర్యాలగూడ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డివిజన్లో ఉన్న డీలర్లు అందరూ ఎరువుల విక్రయాలు ఈ-పాస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు.ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్స్ ఆన్లైన్లో నమోదు చేయాలని, గ్రౌండ్ లో ఉన్న నిలువలు ఈ- పాస్ మెషిన్ తో సరితూగే విధంగా చూసుకోవాలని సూచించారు.ప్రతిరోజు ఎరువుల అమ్మకాలు, కొనుగోలు వివరాలను సంబంధిత మండల వ్యవసాయ అధికారికి సమర్పించాలని కోరారు.నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ సమావేశంలో దామరచర్ల, అడివిదేవులపల్లి, వేములపల్లి, మాడుగులపల్లి మండలాల వ్యవసాయ అధికారులు:బి కళ్యాణ్ చక్రవర్తి ,డి సైదా, అర్చన, రుష్యేంద్రమని, హోల్సేల్ డీలర్లు కె.రామ్మూర్తి, హరిబాబు, డివిజన్లోని ఎరువులు, పురుగు మందులు విత్తనాల పాల్గొన్నారు.




# ఎన్నికల సిబ్బంది తమ విధులను

# పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

మిర్యాలగూడ, నవంబర్ 21:( వార్త మిర్రర్) మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికల ఏర్పాట్లు, శిక్షణ తరగతులను మంగళవారం నాడు సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావ త్ లు పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో నియోజకవర్గ పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విధులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని కోరారు. తొలుత పోలీసు బందోబస్తు ఏర్పాటు గురించి మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్ లో జరిగిన సమావేశంలో పోలీస్ పరిశీలకులు వినీత్ ఖన్నా సమీక్షించారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి. చెన్నయ్య, డిఎస్పి పి. వెంకటగిరి, ఇనస్పెక్టర్ రాఘవేందర్, మాస్టర్ ట్రైనర్ బాలు, జి.కోటయ్యలన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులకు తగు సూచనలు తెలిపిన సిద్దిపేట కమిషనర్ శ్వేత

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెజ్జంకి పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులను సిబ్బందికి నిర్వహించవలసిన విధులు విధానాల గురించి అవగాహన కల్పించారు.అనంతరం బెజ్జంకి పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి, నార్మల్ పోలింగ్ కేంద్రాల గురించి, అడిగి తెలుసుకుని, క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి, పట్టిష్టమైన బందోబస్తు గురించితగు సూచనలు సలహాలు చేశారు.ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చిన నుండి ఈరోజు వరకు బైండోవర్ కేసుల గురించి, నాందేలబుల్ వారెంట్ ఎగ్జిక్యూటివ్, ప్రైవేట్ గన్ డిపాజిట్, సీజ్ చేసిన డబ్బులు, ఫ్లాగ్ మార్చ్, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేత మాట్లాడుతూ శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా విధులు నిర్వహించాలి.పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఎన్నికల వేల ప్రజల్లో నమ్మకాన్ని ధైర్యాన్ని కలిగించడంలో ముఖ్యమైన పాత్రని వహించాలి ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలి.ఎన్నికల సందర్భంగా పోలీస్ సిబ్బంది చేయాల్సిన మరియు చేయకూడని విధుల గురించి వివరించారు.ఎన్నికల కోడ్ అమలైనప్పటి నుండి పోలీసుల విధులను గురించి వివరిస్తూ ఎన్నికల షెడ్యూల్లో ప్రకటించినప్పటి నుండి మనమందరము ఎన్నికల కమిషన్ కింద పని చేస్తున్నామని గుర్తెరిగి విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులకు సిబ్బందికి తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న క్రిటికల్ పోలింగ్ బూతులు, నార్మల్ పోలింగ్ బూతులు, రూట్స్ రూట్ మొబైల్స్ గురించి పూర్తి అవగాహన ఉండాలని,పోలీసులు శాంతిభద్రతలు కాపాడడం, ఊరేగింపులు, బహిరంగ సమావేశాలు నిర్వహణ క్రమబద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియ పట్ల సామాన్య ప్రజల్లో నమ్మకం కలిగించడంలో ముఖ్యమైన పాత్రని పోలీసులు వహించాల్సిఉంటుందని.ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరిగేటట్లు హింసాత్మక సంఘటనలు జరగకుండా చూడాల్సిన అనితర బాధ్యత పోలీసు శాఖ పై ఉంటుందని,జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ గా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పని చేయాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీసులతో సమన్వయంతో పనిచేయాలి.ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్ ల పరిదిలో ఎన్నికలకు సంభందించి గ్రామాలలో జరిగే ప్రతి విషయం పోలీసులకు తెలిసి ఉండాలన్నారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పకడ్బందీగా చేపట్టాలని, ఎవరైనా ఓటర్లను ప్రలోభపెట్టి ఏలాంటి చర్యలకు దిగిన సంబంధిత వ్యక్తులపై ఎంసిసి వాయిలేషన్ కేసులు నమోదుచేయాలన్నారు.పోలీస్ స్టేషన్ ల పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.అందరితో మర్యాదగా ప్రవర్తించాలి. ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజు, కౌంటింగ్ తర్వాత చేయవలసిన విధుల గురించి తెలియజేశారు.గ్రామాలలో పట్టణాలలో ఉన్న ఎన్నికల వాతావరణ గురించి ముందుగానే



గమనించి ఏదైనా సంఘటనను జరిగే సూచనలు ఉంటే వెంటనే పై అధికారులకు ముందుగానే తెలిజెయాలి,ఎన్నికల రోజున తన డ్యూటీ పాస్పోర్ట్ ద్వారా ఇవ్వబడిన విధుల్ని సరిగా అర్థం చేసుకుని వాటిని మాత్రమే అనుసరిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.ఎన్నికల సందర్భంగా జరిగే ప్రతి సంఘటననూ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ తీసుకోవాలని తెలిపారు.రాజకీయ నాయకులు నిర్వహించే సభలు, సమావేశాలు ఇంటింటి ప్రచారం పై నిఘా ఉంచాలని తెలిపారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ప్రతి మండల పరిధిలో 24%ఇ%7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.అధికారులు సిబ్బంది తరచుగా వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు.ఎన్నికల సందర్భంగా ప్రతి అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి సమాచారాన్ని సేకరిస్తూ ఉండాలన్నారు.విపిఓలు తరచుగా గ్రామాలను సందర్శించి, ఎలక్షన్స్ కు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు.గత ఎన్నికలలో గొడవలు జరిగిన గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.గత ఎన్నికలలో కేసులు నమోదైన వారి పైన,చెడు నడతగల వారిని విడతలవారీగా బైండోవర్ చేయాలన్నారు.ప్రతి విపిఓ గ్రామాలను సందర్శించినప్పుడు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, యువజన సంఘాలతో కలసి వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని గ్రూప్ లలో సమాచారాన్ని పంపించాలన్నారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఏ విధంగా పని చేస్తున్నాయో తనిఖీ చేయాలన్నారు,పనిచేయని సీసీ కెమెరా సీసీ కెమెరాలు వెంటనే రిపేర్ చేయించాలన్నారు. అధికారులు సిబ్బంది,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. గొడవలు సృష్టించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.గ్రామస్తులతో సత్సంబంధాలు ఏర్పరుచుకుని, గ్రామములో ఏచిన్న సంఘటన జరిగినా సమాచారం వచ్చే విధంగా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పెంపొందించుకోవాలన్నారు.పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు.క్రిటికల్, నార్మల్ గ్రామాల గురించి,ట్రబుల్ మంగర్స్, పాత నేరస్తుల గురించి,గత ఎన్నికలలో నేరాలు చేసిన వ్యక్తుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపినారు.ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటర్లను మభ్యపెట్టే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు.ఎలక్షన్ అబ్జర్వర్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్, పోలీస్ అబ్జర్వర్, మరియు పై అధికారులు ఎలక్షన్ పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం విధులునిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ చేరాలు,బెజ్జంకి ఎస్ఐ నరేందర్ రెడ్డి సమావేశంలో పోలీస్ స్టేషన్లో సిబ్బంది పాల్గొన్నారు.

## 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు 268 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు



జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా 21 నుండి 22 తేదీలలోగా దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడినవయోవృద్ధులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించగా మంగళవారం వరకు 268 మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలో 241 మంది దివ్యాంగులు, 484 మంది 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్దులు, 41 మంది అత్యవసర సేవల సిబ్బంది మొత్తం 766 మందికి ఫారం 12 డి ద్వారా హెూం ఓటింగ్ కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. పినపాకలో 54 మంది దివ్యాంగులు, వయోవృద్దులు 54 మందికి, ఇల్లందులో 35 మంది దివ్యాంగులకు వయోవృద్దులు 108లకు, కొత్తగూడెంలో52 మంది దివ్యాంగులకు, వయోవృద్దులు 110 మందికి, అశ్వారావుపేటలో 48 మంది దివ్యాంగులకు, వయోవృద్దులు 126 మందికి, భద్రాచలంలో52 మంది దివ్యాంగులకు, వయోవృద్దులు 86 మందికి, 41 మంది అత్యవసర సేవల సిబ్బందికి హెూం ఓటింగ్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోనున్నట్లు ఆమె చెప్పారు. వీరందరికీ ఈ నెల 21 నుండి 22వ తేదీల్లో ఎన్నికల సంగం నియమాల మేరకు ఇంటింటికీ వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా పటిష్ట బందోబస్తు, వీడియో గ్రఫీ నడుమ ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. హెూం ఓటింగ్ సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి ఎన్నికల సంగం నియమ, నిబంధనలు మేరకు షెడ్యూల్ తయారు చేశామని, ఆ ప్రకారం హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల స్పష్టం చేశారు.





## ఉద్యమ సమయంలో కెసిఆర్ కు తోడుగా నేడు "హైట్రిక్ "విజయానికి రామన్నకు తోడుగా బిఆర్ఎస్ విజయానికి మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ కృషి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కర్నే ప్రభాకర్ తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని తేనై నడిపిస్తూ.! కెసిఆర్ కు అండదండగా నిలుస్తూ ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమాలు చేస్తూ.! కెసిఆర్ అడుగులో అడుగు వేస్తూ ఉద్యమంతో చురుకైన పాత్ర పోషించిన కర్నే ప్రభాకర్ కెసిఆర్ కు కర్నే సెంటిమెంటు.! కెసిఆర్ ఎక్కడ పోటీ చేసిన ఆ నియోజకవర్గ ఇన్చార్జిగా కర్నే ప్రభాకర్ కు అవకాశాలు ఇచ్చేవారు విజయం సాధించేవారు కెసిఆర్ పక్కన కర్నే ఉంటే ఉద్యమాలు కానీ ఎన్నికల విజయాల కానీ గెలుపే.! టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సమయంలో తెలంగాణ యువజన విభాగం అధ్యక్షుడిగా ఎన్నుకొని ఉద్యమాన్ని ఉధృతం చేసేలా కర్నే ప్రభాకర్ కు ఎన్నో బాధ్యతలు అప్పజెప్పి.!తెలంగాణ పార్టీ పొలిటి బ్యూరో సభ్యునిగా కెసిఆర్ అవకాశం ఇచ్చి కెసిఆర్ పాల్గొనే ఎన్నికల ప్రతి సభకు ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పి ఎన్నో విజయాలు సొంతం చేసుకున్న సందర్భాలు ఉన్నాయి.! ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తూ.!రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ఉద్యమ నాయకుడిగా మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్సీగా ప్రభుత్వ విప్ గా అవకాశాలు ఇచ్చి హక్కున చేర్చుకున్న కేసీఆర్.!నేడు కేసీఆర్ తనయుడు కేటీఆర్ అదే కర్నే సెంటిమెంటును వాడుకుంటున్న కేటీఆర్ ప్రగతి భవన్ లో అనుక్షణం కేటీఆర్ తో ఉంటూ నేటి ఎలక్షన్ లో కెసిఆర్ "హైట్రిక్ "విజయానికి భారీ మెజార్టీతో గెలుపుగా పనిచేస్తున్న కర్నే ప్రభాకర్ కు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారు కేటీఆర్ సారథ్యంలో కర్నే ప్రభాకర్ ని క్యాబినెట్ మినిస్టర్ గా చూడాలని రాష్ట్ర ప్రజల కోరిక.!



## నేడు ములుగు జిల్లాకు ఈటెల

వార్త మిర్రర్ ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 21.ములుగు జిల్లాలో నేడు బిజెపి నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు మరింత ఉత్సాహన్ని నింపేందుకు ఎన్నికల కమిటీ నిర్వహణ చైర్మన్ ఈటెల రాజేందర్ ములుగు జిల్లాలో పర్యటించను న్నారనీ బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి పక్కన గల సాధన స్కూల్ దగ్గర నిర్వహించే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఈటెల హాజరు కానున్నారనీ అన్నారు.ములుగు బిజెపి అభ్యర్థి అజ్మీరా ప్రహ్లాద్ గెలుపు కోరుతూ బిజెపి మేనిఫెస్టో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఈటెల రాజేందర్ ప్రజలకు వివరించనున్నారని అన్నారు. ములుగు జిల్లాలో బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు ఆదివాసి సామాజిక వర్గానికి చెందినవారు కాగా ,కార్యకర్త లు ఆదివాసి బంజారా నాయకులు యువకులు మహిళలు తరలిరారు న్నారని నియోజకవర్గంలోని బిజెపి కార్యకర్తలు పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 24 తేదీన బీ ఆర్ ఎస్ బహిరంగ సభ నిర్వహించే క్రమంలో ముందస్తుగానే బిజెపి బహిరంగ సభను నిర్వహి స్తుండడం జిల్లా ప్రజలలో బిజెపి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులలో నూతన ఉత్సాహాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్



వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 21తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్కు పదిరోజులే ఉండటంతో ప్రచారంలో అభ్యర్థులు స్పీడ్ పెంచారు. చివరి దశకు చేరుకోవడంతో ఉన్న అస్త్రాలు అన్నీ వాడుతున్నారు.ఈసారి ఎలాగైనా గెలవాలని వ్యూహాలు రచిస్తున్నారు ఈ క్రమంలో ఎన్నికల వేళ మంచిగా చిల్ అవ్వొచ్చు అనుకున్న మందుబాబులకు ఎన్నికల సంఘం షాకిచ్చింది.రాష్ట్రం మొత్తం మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బార్లు పూర్తిగా మూతపడ నున్నాయి నవంబర్ 28, 29, 30వ తేదీల్లో వరుసగా మూడు రోజులు వైన్స్ బంద్ చేయాలని అధికారులు ఆదేశించారు.అయితే తెలంగాణలో ఈనెల 30వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 28 నుంచి 30 వరకు వైన్ షాపులు బార్లు మూసివేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు లైసెన్స్ దారులకు ఉత్తర్వులు జారీ చేశారు అధికారులు ఈ ఆదేశాలను ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు.గత ఎన్నికలు ఉపఎన్నికల్లో మద్యం ఏరులైన పారిన సంఘటనలను దృష్టిలో పెట్టుకున్న ఎన్నికల సంఘం ఈసారి అలా జరగకూడదని కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది.

### తెలంగాణ భవితకు కేసిఆర్ భరోసా

### సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలి

## బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో నిరుపేదలకు ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని కెసిఆర్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికి ఆసరా పెన్షన్లు 5000/ రూపాయలు అందుతాయని ప్రతి పేద కుటుంబానికి 5 లక్షల కేసీఆర్ భీమా.! అందజేస్తారని కెసిఆర్ ఆరోగ్య రక్ష 15 లక్షలకు భీమా పరిమితి పెంచుతామని" సౌభాగ్య లక్ష్మి పథకం అర్హులైన పేద కుటుంబాలకు ప్రతినెల మహిళలకు ?3,000 జీవన భృతి అందజేస్తారని 400 వందలకే గ్యాస్ సిలిండర్ అందజేస్తారని రైతు బంధు సాయాన్ని 16 వేలకు పెంచినారని ప్రతి పేద కుటుంబానికి అన్నపూర్ణ పథకం తో సన్నబియ్యం అందజేస్తారని అగ్రవర్ణ పేదలకు రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేస్తున్నాడని తెలిపారు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు కేసీఆర్ భరోసాగా ఉంటాడని తెలిపారు భువనగిరి బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్



## స్నేహం ఎప్పుడూ ఉంటుంది ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి ప్రాణ స్నేహితుల కంటే పార్టీలు ముఖ్యం కాదు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం గ్రామంలో "బిజెపి "కాంగ్రెస్" బిఆర్ఎస్" పార్టీలు ఇంటింటి ప్రచారంలో పాల్గొంటూ తమ పార్టీ సిద్ధాంతాలు తమ పార్టీ మేనిఫెస్టోలను ప్రజలకు తెలియపరుస్తూ ఓట్లు అడుగుతూ తిరుగుతున్న సమయంలో చిన్ననాటి మిత్రులైన "ప్రదీప్ గౌడ్ బిజెపి" దూసరి శ్రీశైలం గౌడ్ బిఆర్ఎస్ "దూసరి వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్"ప్రచారంలో ఎదుర్పడి ఆత్మీయంగా.! పలకరించుకొని పార్టీ ప్రచారం ఎలా ఉందని ప్రజల స్పందన ఎలా ఉందని అడిగి ఒకరినొకరు తెలుసుకున్నారు ఇది స్నేహమంటే.! ఈ రోజుల్లో రాజకీయాలు విలువలు తప్పి మానవత్వాలు మరిచి మన అనే ఆలోచన మరిచి వేరువేరు పార్టీ లో ఉన్న అన్నదమ్ములైన ఒక గ్రామమైన ఒక వీధి అయినా ఎదురుపడితే పార్టీ నినాదాలతో అరవడాలు"పక్క పార్టీని తిట్టడాలు"ఒకరినొకరు గొడవ పడడం"తన్నులాటకు దిగడం" ప్రతి నిత్యం చూస్తూనే ఉన్నాము నేటి రాజకీయంలో స్నేహానికి విలువ ఇచ్చిన సంస్థాన్ మిత్రులు పార్టీలు వేరైనా.! అభ్యర్థులు వేరైనా.! కలిసిన సందర్భంలో ఆప్యాయతతో పలకరించుకున్న మిత్రులు నేటి రాజకీయాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు



## సంక్షేమం జరగాలంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలీ

### కాంగ్రెస్ నాయకులకు బ్రహ్మరథం పట్టిన మెదక్ పల్లి, చౌదర్ పల్లి,మాదాయిపల్లి,వెల్జాల్ గ్రామస్తులు

### కల్వకుర్తిలోని విద్యా వ్యవస్థను పటిష్ఠం చేస్తా

### కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫి

### కల్వకుర్తికి కేసీఆర్ చేయని పనులు నేను చేసి పెడతా

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 21తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆయన అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోనే ఉచిత కరెంటు ఇచ్చిందని, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదల ఇండ్లల్లో వెలుగులు నింపిన పార్టీ కాంగ్రెస్ అనీ కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,పిసిసి సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్లు పెర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి,చౌదర్ పల్లి,మాదాయిపల్లి,ఇస్రాయిపల్లి వెల్జాల్ గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పిసిసి సభ్యులు అయిల్ శ్రీనివాస్ గౌడ్, ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిలు గ్రామాలలో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్కు ఓట్లు వేయాలని కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగిస్తూ కల్వకుర్తి అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్కు ఓట్లు వేయాలని కాంగ్రెస్తోనే ప్రభుత్వమే గతంలో ఉచిత కరెంటు ఇచ్చిందని,అనాటి నుండి నేటి వరకు ఇందిరమ్మ ఇండ్లల్లోనే ప్రజలు నివసిస్తున్నరన్నారు.బిఆర్ఎస్ బిజెపీలు,రెండు తోడు దొంగలనీ వారి మాయ మాటలు నమ్మవద్దన్నారు.కల్వకుర్తి రైతాంగానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే నా ధ్యేయమనీ,విద్యార్థుల భవిష్యత్తును,విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలందరికి ఉచితంగా ఆర్టీసీ బస్సు సర్వీసు ఉంటుందని,18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500ఇస్తామనీ, వంట గ్యాస్ సిలిండర్ 500 రూ"లకు అందజేస్తామన్నారు.ప్రతి ఇంటికి గృహాజ్యోతి కింద 200 యూనిట్లు ఉచితంగా కరెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు 5 లక్షలు అందిస్తూ గిరిజనులకు దళితులకు 6లక్షలు ఇస్తామన్నారు.రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం కౌలు రైతులకు 15000 రూ"లు,వ్యవసాయ కూలీలకు 12000 రూ"లు ఇస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం యూవ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల రూ"లు విద్యా భరోసా కార్డు ఇస్తాదన్నారు,అంతే కాకుండా చేయూత కింద వృద్దులకు 4000 నెలవారీ పింఛన్ ప్రతి ఒక్కరికి10 లక్షల రూ"ల ఆరోగ్యశ్రీ భీమా అందజేస్తుందన్నారు.ప్రజలకు చేరువయ్యే విదంగా కాంగ్రెస్బ పార్టీ మేనిపేస్టులో పథకాలను చేకూర్చిందని, కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ,వైఎస్ఆర్ టిపి కల్వకుర్తి ఇన్చార్జ్ అర్జున్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గుజ్జుల మహేష్, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం

వలిగొండ వార్త మిర్రర్ నవంబర్ 21యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన వేముల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించిన వార్త యువజన కాంగ్రెస్ నాయకులు కొండాపురం బాలరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగూరి మల్లేశం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ వెంకటేశం వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్వాకిటి సంజీవరెడ్డిజక్కిడి చంద్రారెడ్డియూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డేమాన్ దేవేందర్వర్కింగ్ ప్రెసిడెంట్ జక్క దామోదర్ రెడ్డి చేగూరి మల్లేష్ యువసేన నాయకులు కొండాపురం బాలరాజు,ప్రభాకర్, కంచనపల్లి వేమలేస్,శివ,కొండాపురం జానీ,దుర్గ ప్రసాద్, చేగూరి రాము తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

**అత్యవసర సర్వీసుల వారి కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు.**

**ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలి.**

**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు.**

**రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు అవసరమైన అనుమతులను నిబంధనల మేరకు సకాలంలో అందించాలి.**

**రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**



ములుగు నవంబర్ 21 వార్త మిర్రర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ అంకిత్ తో కలసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లు తమ ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని, దరఖాస్తు చేసుకున్న ఓటర్ల కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటీ చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వంద శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో 60 శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందు కు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు .వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 31 వేల 873 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రణకు ఆర్డర్ పెట్టామని, ఇప్పటివరకు 20 వేల 573 ఓటరు గుర్తింపు కార్డులు జిల్లాకు చేరుకున్నాయని, వాటిలో 62 మినహాయించి మిగిలిన కార్డులు పంపిణీ చేశామని అన్నారు. ఓటరు గుర్తింపు కార్డు ప్రింటింగ్ వారితో సమన్వయం చేసుకున్నామని, మరో 2 రోజుల్లో 8 వేల 759 ఓటరు గుర్తింపు కార్డులు వస్తాయని, వీటిని త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వేళా పార్టీల ప్రచారంలో ఒక్కటైన స్నేహితులు

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా చిన్ననాటి స్నేహితులు ఎదురు కావడంతో పార్టీలకన్నా స్నేహం ముఖ్యం అనుకొని ఒకరికి ఒకరు పలకరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేసాని మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మోగుదాల రజనీకాంత్, బీఆర్ ఎస్ నాయకులు ముద్దం నరేష్ తదితరులు పాల్గొన్నారు



## లాల్ నీల్ ఐక్యతతో రంగన్నను గెలిపించుకుంటాం

మిర్యాలగూడ, నవంబర్ :- 21 ( వార్త మిర్రర్)లాల్ నీల్ ఐక్యతతో సిపిఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డిని గెలిపించుకుంటామని బహుజన సమాజ్ పార్టీ నాయకులు పుట్టల దినేష్, క్రాంతి కుమార్, రమేష్ లు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఎం అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి తో కలిసి ఐక్యత చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న తమ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏనుగు గుర్తు బ్యాలెట్ పేపర్లో లేకపోవడం వల్ల పేద ప్రజల కోసం పోరాడే వారికి మద్దతు ఇవ్వాలని నియోజకవర్గ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏకీభవంగా తీర్మానించింది అని తెలిపారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గొంతు ఎత్తేందుకు నాయకుడు ఉండాలని ఉద్దేశంతోనే రంగన్నకు మద్దతిస్తున్నామని తెలిపారు. గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ పేద ప్రజల అభివృద్ధి కోసం రంగన్న పోరాటాలు చేస్తున్నారని చెప్పారు. ఆయన గెలుపు కోసం సాయ శక్తులకు కృషి చేస్తామని చెప్పారు. బడుగు బలహీన మైనార్టీ వర్గాలు ప్రజలు రంగన్నకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు ఇంద్రపల్లి సైదులు, బైరం సైదులు, ప్రమోద్, కట్రా సైదులు, కళ్యాణ్ ఉన్నారు.



## మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట...ఎంపి ఇమ్రాన్ ప్రతాప్ గర్హి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 21మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట ఇస్తుందని ఏ ఐసీసీ మైనార్టీ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి అన్నారు. బౌద్ధ నగర్ డివిజన్ లోని కౌసర్ మజీద్ ప్రాంతంలో రాత్రి మైనార్టీ సోదరులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు అనివార్యం అన్నారు. భారాస ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 4 వేల కిలోమీటర్లు భారత్ జోడో యాత్ర చేశారన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపు రేపు దేశ రాజకీయాలను మలుపు తిప్పాలన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఆదం కుటుంబానికి మంచి పేరుందన్నారు. ఆదం సంతోష్ కుమార్ గెలుపుకు ప్రతి ఒక్క మైనార్టీ సోదరులు కృషి చేయాలన్నారు. అనంతరం అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని తనను గెలిపిస్తే నియోజకవర్గంలో సమస్యలు లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## రాచకొండ కి దారిని పునర్నిర్మాణం చేయండి

## రాచకొండ రాచప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్నారాయణపురం నుండి రాచకొండ వరకు రోడ్డు నిర్మాణం చేయాలని రాచకొండ రాజప్ప సమితి అధ్యక్షులు బద్దుల కృష్ణకుమార్ అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపురం నుండి స్థానిక ప్రజలు రాచకొండకు పోవాలంటే చుట్టూ తిరిగి పోవాల్సి వస్తుందని గతంలో రాచకొండకు పోవాలంటే గన్నేరు ప్రాంతం కీలకమైనదన్నారు..ఆ ప్రాంతంలో ఉన్న గుట్టల్లో చుట్టుముట్టు గ్రామాలకు చెందిన రైతులు ఆ ధారి గుండానే పోయే వారని తెలిపారు.. రాచకొండ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పర్యాటకుల సందడి పెరుగుతుందన్నారు. కావున గన్నేరుల ప్రాంతం రాచకొండ గ్రామాలకు వెళ్లే రహదారి అభివృద్ధి పరిచి రాచకొండ తూర్పు భాగం నుండి వెళ్లే గ్రామాల వారికి అనువుగా నిర్మించాలని వారు కోరారు.



## ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ముత్తూట్ ఎం జార్జ్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రధానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 21...ఉత్తమ ప్రతిభను కనపరుస్తున్న విద్యార్థులకు ముత్తూట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సామాజిక బాధ్యతగా నగదు పురస్కారంతోపాటు అవార్డులను అందజేశారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో 8 ,9వ తరగతి చదువుతున్న 100 మంది ఉత్తమ విద్యార్థులకు నగదు తో పాటు అవార్డులను అందజేశారు.ముత్తూట్ గ్రూప్ హైదరాబాద్ సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా..ముత్తూట్ ఎం జార్జ్ ఎక్సలెన్స్ అవార్డులతో 100 మంది నిరుపేద 8, 9 తరగతుల స్కూల్ టాపర్లకు అవకాశం కల్పించారు.యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ జి.తిరుపతి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ గణేష్, లక్ష్మీనారాయణ యమగాని,, ముత్తూట్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మేనేజర్, హైదరాబాద్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అతిథులు డాక్టర్ జి తిరుపతి, ప్రొఫెసర్ సిహెచ్ గణేష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులను అన్ని రకాలుగా ప్రోత్సహించడానికి ముందుకు రావాలన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో ఎంతో మార్పు వస్తుందన్నారు. ముత్తూట్ ఫైనాన్స్ ప్రతి ఏటా నిరుపేద విద్యార్థులకు సహకారం అందిస్తుండడం అభినందనీయం అన్నారు.



## కాప్రా లో కబ్జాకు గురవుతున్న కస్టోడియన్ స్థలం

## ఎన్నికలవేళ కోట్ల రూపాయల విలువచేసే భూమి హొమ్ ఫట్

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్21:కాప్రా సర్కిల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 151,152 లలో గల సుమారు 20 ఎకరాల కస్టోడియంలో కబ్జాలో భాగంగా మంగళవారం కొందరు వ్యక్తులు జెసిపితో చదును చేశారు.సుమారు 100 కోట్ల విలువచేసే 20 ఎకరాలను ఆక్రమణదారులు పాగా వేసేందుకు కుట్రలు పన్నుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.90 ఎకరాల కస్టోడియం స్థలాన్ని కాపాడడంలో రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధి చూపకపోవడంతో కబ్జాదారులు పెట్రేగిపోతున్నారని విమర్శిస్తున్నారు.ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తూ ప్రభుత్వ అధికారులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై రెవెన్యూ అధికారులు సకాలంలో తగిన చర్యలు తీసుకుంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు వాపోతున్నారు. కస్టోడియన్ స్థలంలో పలుమార్లు కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై పోలీస్ కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారని, కబ్జాదారులపై పిడి యాక్ట్ కింద కేసులు పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కాప్రా తహసిల్దార్ ఎండి మతిన్ కస్టడియం స్థలం కోర్టు పరిధిలో ఉందని ఏ ఒక్కరికి ఎటువంటి ఉత్తర్వులు లేవని ముమ్మాటికి ప్రభుత్వం దేనని తెలిపారు. కబ్జాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన తాసిల్దార్ కబ్జాదారులపై పిడి కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రెవిన్యూ అధికారులు బిజీ బిజీగా ఉన్న తరుణంలో కబ్జాదారులు కోట్ల రూపాయల విలువచేసే కస్టోడియం స్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు.



## చేవెళ్ల చెల్లెమ్మ, చేవెళ్ల అన్నయ్యను తరిమికొట్టండి : కొత్త మనోహర్ రెడ్డి

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి- స్థానికేతరులైన చేవెళ్ల చెల్లెమ్మ సబితా రెడ్డి, చేవెళ్ల అన్నయ్య కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి లను మహేశ్వరం నియోజకవర్గం నుంచి చిత్తుచిత్తుగా ఓడించి తరిమికొట్టాలని మహేశ్వరం నియోజకవర్గం బహుజన్ సమాజ్ పార్టీఎమ్మెల్యే అభ్యర్థి కొత్త మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కందుకూరు మండలం కొత్తూర్, మీర్ ఖాన్ పేట,ఆకులమైలారం, భేర్ కంచ, ఎన్.టి.ఆర్ తండా , కొత్తగూడ తదితర గ్రామాల్లో కొత్త మనోహర్ రెడ్డి పర్యటించి ఏనుగు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు కొత్త మనోహర్ రెడ్డి వెంట బిఎస్పి నాయకులు కార్యకర్తలు మద్దతుదారులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయన గెలుపు కోరుతూ ఏనుగు గుర్తుకు ఓటేసి మనోహర్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు.



## నరేంద్ర మోడీతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం : బిజెపి అభ్యర్థి నోముల దయానంద గౌడ్

### దయానంద్ గౌడ్ ను గెలిపించుకుంటాం - ఎమ్మార్పీఎస్ నేతలు

అబ్దుల్లాపూర్ మెట్, వార్త మిర్రర్:ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ నివాసంలో పట్నం ఎమ్మార్పీస్ నేతలు కలిసి బిజెపి కి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ.. బిజెపి పార్టీ ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా ఉందని, నరేంద్ర మోడీతోనే వర్గీకరణ సాధ్యమని అన్నారు.మూడు దశాబ్దాల పోరాటం ఫలించే క్షణం ఆసన్నమైనదని అన్నారు. ఎం.ఎస్.పి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ కాళ్ళ పాండు, ఎమ్మార్పీస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్ము మహేష్ మాట్లాడుతూ..ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు అణగారిన వర్గాల పోరాట నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ పక్షాన శక్తివంచన లేకుండా పనిచేసి, బిజెపి పార్టీని గెలిపించుకుంటామని తెలిపారు. గ్రామ స్థాయిలోని ఎమ్మార్పీస్ నేతలంతా ఈ బాధ్యత భుజానికెత్తుకొని ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీకి ఓటువేయలని ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిజేపి తోనే సామాజిక న్యాయం సాధ్యమని, తెలంగాణలో బిసి సీఎం ని ప్రకటించి బిజెపి పార్టీ నవశకానికి నాంది పలికిందని తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు పురుషోత్తం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి కో ఇంచార్జ్ సిద్దిపురం శ్రీకాంత్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఇంచార్జ్ పంది సతీష్, ఇబ్రహీంపట్నం మండలం ఇంచార్జ్ జుట్టు సతీష్, యాచారం మండల ఇంచార్జ్ మాలి మహేష్, మంచాల మండల ఇంచార్జ్ ముత్యాల శివకృష్ణ, అర్జున్ రెడ్డి, రమేష్, దండె శ్రీశైలం, తూళ్ల నర్సింహా గౌడ్, బొంగు రఘు గౌడ్ పాల్గొన్నారు.



## మహిళా సాధికారత అవగాహన

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 21జగిత్యాల జిల్లా కోరుట్ల లోని పలు కళాశాలలు రశ్మిధర్ తేజ డిగ్రీ కళాశాల,రామకృష్ణ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మహిళ సాధికారత టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు ఆర్థిక అభివృద్ధికి మరియు స్కిల్ డెవలప్మెంట్ గురించి మహిళల హక్కులు అధికారాల గురించి వివరిస్తూ, మహిళా సాధికారత కోసం ఎలా పాటుపడాలో చెప్పడం జరిగింది అలాగే మహిళలకు జరిగే హింస గురించి వాటి పరిష్కారం గురించి కూడా చెప్పడం జరిగింది, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది, 18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు వినియోగం దాని ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. మహిళలకు సంబంధించిన ప్రాజెక్టుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ టీం కో ఆర్డినేటర్ కే. అశ్విని టీమ్ మెంబర్స్ కే గౌతమి ఎం .హేమశ్రీ, కళాశాల ప్రిన్సిపల్, కళాశాల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ఓయూ ఆధ్వర్యంలో ఘనంగా ట్రెడిషనల్ డే సెలబ్రేషన్స్

### వేడుక సందర్భంగా సాంప్రదాయ దుస్తులతో ఆడి పాడిన విద్యార్థులు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 21 డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్, ఉస్మానియా యూనివర్సిటీ కళాశాలలో ఘనంగా సాంప్రదాయ దినోత్సవాన్ని జరుపుకుంది. భారతదేశం యొక్క విభిన్న సంస్కృతికి చిహ్నంగా వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ తమ సాంప్రదాయాలకు అనుగుణంగా దుస్తులను ధరించి సందడి చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కళాశాల ముందు ఆడి పాడి హోరెత్తించారు. ఎంబీఏ రెండోవ సంవత్సరం విద్యార్థిని స్వాగత నృత్యంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి.శ్రీరాములు మాట్లాడుతూ సాంస్కృతిక అవగాహన మరియు సంప్రదాయాలు యువతకు సహాయం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించేందుకు విద్యార్థులతో ఇలాంటి కార్యక్రమాలను చేయిస్తున్నామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కూడా సంప్రదాయ దుస్తులను ధరించారు.విద్యార్థులు భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే అనేక పాటలు మరియు నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మన దేశంలో ఉన్న భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పే సంప్రదాయ దుస్తుల్లో ర్యాంప్ వాక్ చేశారు.సీనియర్ ప్రొఫెసర్ పి.వెంకటయ్య, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్మెంట్, ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, సి బి ఓఎస్ ప్రొఫెసర్లు డా.వి.సుధ,డా.ఆర్.సంపత్ కుమార్, డా.వై.జహంగీర్, డా.జి.విద్యాసాగర్ రావు, డా.వి.సమున్నత కార్యక్రమంలో పాల్గొని సంప్రదాయంపై తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



## బీజేపీ,కాంగ్రెస్ లు గిరిజన వ్యతిరేకులు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా ఉండండి

### బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం వార్త మిర్రర్ నవంబర్ 21 : మహేశ్వరం మండల పరిధిలోని డబిల్ గూడ,మన్సాన్ పల్లి ,కొత్త తండా,ఉప్పుగడ్డ తండా,కావలోన్ భాయ్ తండా,మైలార్ భాయ్ తండా,గంగారం తండా,గంగారం, సిరిగిరిపురం, హర్షగూడ,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రచారం నిర్వహించారు ,ఊరూరా ఘన స్వాగతం పలికిన ప్రజలు... కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి,విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కామెంట్స్.గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది.తండాలను గ్రామ పంచాయతీ లుగా మార్చి మా గ్రామాల్లో మా పాలన నినాదాన్ని సాకారం చేసాము.రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల తండాలను గ్రామ పంచాయతీ లుగా మార్చారు.కుట్రలు పన్ని రైతుబంధు ఆపేయించిన కాంగ్రెస్.. మరి పీఎం కిసాన్ సమ్మాన్‌కి ఎందుకు అడ్డుపడలేదు..కాంగ్రెస్ పార్టీ ఆదినుంచీ రైతువిరోధిగా వ్యవహరిస్తోంది. కాంగ్రెస్ అన్నంత పనీ చేసింది. ఇప్పటికే 3 గంటల కరెంటే చాలు అని చెప్తున్న హస్తం పార్టీ అన్నదాతలకు రైతుబంధు, రుణమాఫీ అందకుండా అడ్డుపడింది. రైతుబంధు ఆపాలని ఆ పార్టీ రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొన్న ఈసీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసిందినల్ల చట్టాలు తెచ్చి ఢిల్లీ శివార్లలో రైతులను నానా తిప్పలు పెట్టిన పార్టీల నాయకులు కూడా నేడు రైతు ప్రభుత్వాన్ని విమర్శిస్తూన్నారు అంటే ప్రజలు అందరూ గమనిస్తున్నారు.ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ప్రజా వ్యతిరేక,రైతు,విద్యార్థి,యువజన,మహిళ వ్యతిరేక బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి.గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించిన ఘనత కెసిఆర్ గారికే దక్కుతుంది.అర్హులకు 5లక్షల బీమా.. 93లక్షల కుటుంబాలకు పైగా లబ్ధి, తెల్లకార్డుదారులకు సన్నబియ్యం, ఆసరా పింఛన్ 5,016, దివ్యాంగులకు రూ.6వేలకు పెంపు.రైతుబంధు ఎకరాకు ఏటా 16వేలు, మహిళలకు ప్రతి నెలా భృతి, 400 కి గ్యాస్ సిలిండర్.సొంత జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలు,ఇల్లు కట్టుకోవటానికి 3 లక్షలు గృహ లక్ష్మి పథకాలు ప్రవేశపెట్టాము.బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎవరైనా వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు చెప్తే వెంటనే నిలదీయాలి.బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు,పెద్ద ఎత్తున గిరిజన గురుకులాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాం.బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఈ ప్రాంతంలో భూముల ధరలు భారీగా పెరిగాయి.సేవాలాల్ గారి జయంతి సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరిగాయి.సేవాలాల్ భవనానికి రెండు కోట్ల నిధులు ఇచ్చాము.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం.తండాలలో రోడ్లు,నీరు,లాంటి కనీస సౌకర్యాలతో పాటు పంచాయతీ భవనాలు నిర్మించాం.ఈనెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించండి.ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తాం.ఈ కార్యక్రమాలలో జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి గారు, ఎంపీపీ సునీత అంధ్యానాయక్ గారు,పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ గారు,ఆయా గ్రామాల సర్పంచ్లు,ఎంపీటీసీలు,పార్టీ అధ్యక్షులు,పార్టీ నాయకులు,పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## చిమిర్యాల లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ఘన స్వాగతం

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామంలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారంలో భాగంగా చీమిర్యాల గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారుల ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసాని రాజు, సప్పిడి సుఖేందర్ రెడ్డి, నరేష్, ముత్యాలు,మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడు గణేష్, కృష్ణారెడ్డి,నవీన్, యాదయ్య, మహేష్ రెడ్డి,పరమేష్ తదితరులు పాల్గొన్నారు



## తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న ఉమ్లా నాయక్

శంషాబాద్ వార్త మిర్రర్ శంషాబాద్ మండల పరిధిలోని మేకల బండ తండలో శ్రీ తుల్జా భవాని అమ్మవారి ని మంగళవారం లంబాడ పోరాట హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్లా నాయక్,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ నాలుగవసారి భారీ గెలవాలని గెలిపించాలని అమ్మవారిని కోరినట్లు ఆయన వివరించారు దర్శించుకున్న వారిలో వదిత్య, శ్రీను శారద, నర్సింగ్,దీప్లా,తదితరులు పాల్గొన్నారు

## బువ్వ పెట్టిన చేయి నీ విడువం కారు గుర్తును మరువం

### బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు సైదులు గౌడ్



ఆమనగల్ వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 20బువ్వ పెట్టిన చెయినీ విడువం కారు గుర్తును మరువని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సైదులు గౌడ్ అన్నారు. కల్వకుర్తి గడ్డపై జయపాల్ యాదవ్ను భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్ కి గిఫ్ట్ గా ఇస్తామన్ని వారు అన్నారు.

## సూర్యాపేట లో ఈనెల 22న జరిగే బిఎస్పి భారీ బహిరంగ సభని విజయవంతం చేయండి

### అడ్డగూడూరు బీఎస్పీ మండల అధ్యక్షులు మందుల నాగరాజు



అడ్డగూడూరు నవంబర్ 21 ( వార్త మిర్రర్ న్యూస్)సూర్యాపేటలో జరిగే బహుజన్ సమాజ్ పార్టీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని అడ్డగూడూరు మండల బి.ఎస్.పి అధ్యక్షులు మందుల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతేదీ 22-11- 2023 రోజున బహుజనుల ఆశాజ్యోతి, ఉక్కు మహిళ, ( ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఎంపీ రాజ్యసభ) బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు బెహంజి కుమారి మాయావతి సూర్యాపేటలో జరిగే భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని,బహుజన సమాజ్ పార్టీ నాయకులు, బహుజన మేధావులు, విద్యార్థులు, మహిళలు, ప్రజాస్వామ్యవాదులు, రైతులు ,రైతు కూలీలందరు ప్రతి ఒక్కరు తరలివచ్చి సూర్యాపేటలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. రానున్నది బహుజనుల రాజ్యమేనని బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు..



## మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి-మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని 10వార్డ్ మరియు 11వార్డ్ లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచన్నగారి లక్ష్మారెడ్డి కి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లొ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ విశ్రుతంగా ప్రచారం నిర్వర్తించిన మిర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పట్నంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి

## ఇబ్రహీంపట్నం అభివృద్ధికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

### కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 21 నమస్తే న్యూస్ , మంచాల నవంబర్ 21 : శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు సీతారాంపేట్ , నోముల, లింగంపల్లి ,మంచాల , చిత్తాపూర్, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, చెన్నారెడ్డి గూడ, పి సీ తండా, బండలేమూరు గ్రామాలలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల లోని మహిళలు మంగళహారతో ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇల్లుకట్టించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన పేదవారి ఇండ్లు నేడు మురికి కూపంలా తయారైందనీ విమర్శించారు. మేము అధికారంలోకి రాగానే గ్రామాలను అద్దంలా తయారు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదవారికి అండగా నిలుస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ ఏం చేయలేదని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో తెలంగాణ అధికారం లోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, అధికారంలోకి రాగనే మహిళలకు ప్రతీ నెల రూ 2500,కేవలం రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం,ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ15,000, రూ12,000 వ్యవసాయ కూలీలకు వరి పంటకు క్వింటాల్ కు రూ 500 బోనస్., ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,విద్యార్థులకు రూ 5 లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది తన విజయం ఖాయమని అన్నారు. ఓటర్లందరూ హస్తం గుర్తుకు ఓటేసి తన గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమ%శీ% లో మంచాల జెడ్పిటిసి భూపతి మహిపాల్, మర్రి నిరంజన్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాము నాయక్, మహేష్ మహారాజ్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ మహిళలు, వృద్ధులు, తదితరులు,పాల్గొన్నారు.




## మిర్యాలగూడ లో గంగపుత్ర ప్రపంచ మత్యకార దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ, నవంబర్ :- 21 (వార్త మిర్రర్ ) ప్రపంచ మత్స్యకారుల సందర్భంగా మిర్యాలగూడ చేపల మార్కెట్ లో మిర్యాలగూడ గంగపుత్ర సంఘం. ఆధ్వర్యంలో మత్స్యకారుల దినోత్సవాన్ని మిర్యాలగూడ గంగపుత్ర సంఘం అధ్యక్షులు కందరబోయిన. వీర రాజు, కార్యదర్శి. బుర్ర. పుల్లయ్య అధ్యక్షతన గంగపుత్రులు ఈ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ( టీడీపీ) కన్వీనర్. ఒడ్డెబోయిన. శ్రీనివాస్ గారు పాల్గొన్నారు ఈ సందర్బంగా అధ్యక్ష కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మార్కెట్లోని సమస్య ల మీద గంగపుత్రులు ఐక్యత గా పోరాడాలని తెలియజేసినారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు. అంబటి. వీరయ్య. చాపల మార్కెట్ కార్యదర్శి పొడిచేటి. నరేందర్. గంగపుత్ర సంఘం కార్యవర్గ సభ్యులు. కందరబోయిన. అనిల్. అంబటి. మాణిప్రసాద్. ఒడ్డెబోయిన. సాయి భరత్. పిట్టల. సాత్విక్. తదితరులు పాల్గొన్నారు



## సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

సికింద్రాబాద్,వార్త మిర్రర్ నవంబర్ 21.. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం నిరంతరం కృషి చేశారని ఆయన అభివృద్ధి ఆయనను గెలిపిస్తుందని బీఆర్ఎస్ నగర నాయకులు జింకల మల్లేష్ పేర్కొన్నారు. పద్మారావు గౌడ్ గెలుపు కోసం ఆయన నాయకులు కార్యకర్తలతో కలిసి నియోజకవర్గంలోని ఆయా డివిజన్ లల్లో ఇంటి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోను పంపిణీ చేస్తూ పద్మరావు గౌడ్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. అభివృద్ధి సంక్షేమం కావాలంటే మరోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని సికింద్రాబాద్ లో పద్మారావు గౌడ్ గెలిపించాలని జింకల మల్లేష్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండెల్లి మధుకర్,మల్కరి పద్మ, వనజ, శేఖర్, రాజేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నిదారులు కమలం వైపే

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి 21ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు యాచారం మండలంలోని మొండి గౌరెల్లి, చింతపట్ల, నల్లవెల్లి, మంథన్ గౌరెల్లి, మాల్, తుమ్మలోని గూడ, కొత్తపల్లి, తక్కళ్ళపల్లి, మేడిపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.ప్రచారంలో భాగంగా నోముల దయానంద్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పేద ప్రజలను, సామాన్యులను దృష్టిలో ఉంచుకొని మానిఫెస్టో రూపొందించిందని, విద్యా వైద్యానికి పెద్ద పీట వేసిందని అన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు కూలంకషంగా వివరించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తేనే ఈ తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అవినీతి మొత్తం బయటపడుతుందని తెలిపారు. ఈ బీఆరెస్ ప్రభుత్వంలో నీళ్లు లేవు, నిధులు, లేవు నియామకాలు లేవు. బీఆరెస్ నాయకులు బీఆరెస్ కి ఓటు వేయకపోతే పెన్షన్ రాదని, రైతు బంధు ఆపేస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చాక మానిఫెస్టో లో రూపొందించిన అంశాలన్నింటిని అమలుపరుస్తామని తెలిపారు. రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొప్పు బాషా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎలుగుబంటి జొరబడిందని, అది భూముల్ని మింగేస్తుందని తెలిపారు. మూడుసార్లు అవకాశమిస్తే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఏ అభివృద్ధి చేయలేదని, అందుకే నియోజకవర్గంలో ప్రజలు తిరగబడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గతంలో అధికారంలో ఉన్నప్పుడు మలక్పేట నుండి పెద్దఅంబార్పెట్ వరకు భూముల్ని కొల్లగొట్టాడని విమర్శించారు. మచ్చలేని నాయకుడైన నోముల దయానంద్ గౌడ్ ని గెలిపించుకుందామని విజ్ఞప్తి చేశారు.యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ యాచారం మండలంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కేంద్ర ప్రభుత్వ నిధులతో మాత్రమే జరిగిందని అన్నారు. మంచిరెడ్డికి నియోజకవర్గంలో జనాల గోసలు తెలియవని, భూముల సర్వే నెంబర్లు మాత్రం మొత్తం తెలుసని ఎద్దేవా చేశారు. ఈసారి కాంగ్రెస్, బీఆరెస్ పార్టీలకు బుద్ధి చెబుతామని, బీజేపీని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. నోముల దాయనంద్ గౌడ్ కి ఓటు వేసి ఇబ్రహీంపట్నం గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, పోరెడ్డి నర్సింహా రెడ్డి, బూర మల్సూర్ గౌడ్, అంజయ్య యాదవ్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయక్, ఎంపీపీ కొప్పు సుకన్య భాషా, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, ఉపసర్పంచులు మేకల యాదగిరి రెడ్డి, పోలేపల్లి వినోద్, బొంగు రఘు గౌడ్, ప్రేమ్ కుమార్, గార్ల వెంకటయ్య, నారయ్య పాల్గొన్నారు.



## చింతపల్లి మండలంలో బిజెపి ప్రజాచైతన్య యాత్ర

చింతపల్లి, వార్త మిర్రర్ నవంబర్ 21 అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గడపగడపకు బిజెపి కార్యక్రమంలో కురంపల్లి నుండి మాల్ వరకు ర్యాలీగా వచ్చి మాల్ టౌన్ వరకు బిజెపి ప్రజా చైతన్య యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా దేవరకొండ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లాలు నాయక్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు దేవరకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని ఒక్కసారి బిజెపి అభ్యర్థి లాలూ నాయక్ గారికి అవకాశం ఇచ్చి కమలం పువ్వు పై ఓటు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ్మా, ఎంపిటిసి అనిత, మండల అధ్యక్షులు శివర్ల రమేష్, సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: నవంబర్ 21:కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17 18 19 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో 15 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన 54 మంది క్రీడాకారులు పాల్గొని 48 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారుఈ మేరకు కటా మరియు కుమితే ఫైట్ సబ్ జూనియర్, జూనియర్, క్యాడేట్ సీనియర్ బాలుర ,బాలికల కటా కుమితే ఫైట్ విభాగల్లో విశేష ప్రతిభ కనబర్చి పథకాలు సాధించిన విద్యార్థులను సినీహిరో సుమన్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాస్,చైర్మన్ వసంత్ కుమార్ సీనియర్ మాస్టర్ ఎం లింగయ్య జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ అనంతుల కాంతారావు తిరుమల నరేష్ రాపర్తి రాము ఆముద సంతోష్ గొల్లపల్లి శృతి తదితరులు అభినందించారు



## బిఆర్ఎస్ మరియు బిజెపికి ఓటేస్తే చిక్కరు.. దొరకరు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 21బీబిఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే.. ఏ పార్టీకి ఓటేసినా ఓటు వృధానే.. వాళ్లు ప్రజలకు చిక్కరు.. దొరకరు అని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ విమర్శించారు.మెడిపల్లి,బీమారం మండలంలోని కొండాపూర్,కాచారం,వెంకట్రావు పేట,కమ్మరిపేట,బీమారం,దేశాయిపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించాడు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్ట పోయింది అని అన్నాడు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదాలతో తెలంగాణ మలి దశ ఉద్యమం ప్రాణం పోసు ఉంది అని అన్నాడు. తెలంగాణ వ్యాప్తంగా ఈ నినాదాలు పోరును రాజేశాయని,అయితే అధికారంలోకి వచ్చాక కేసీఆర్ ఈ నినాదాలను కార్యరూపంలోకి తీసుకురాకుండా విస్మరించారని మండి పడ్డాడు. కాళేశ్వరం ప్రాజెక్టును తన అక్రమ సంపాదన కు ఉపయుక్తంగా మార్చుకున్నారని ఆరో పించాడు. లక్షల కోట్లను కేసీఆర్ స్వాహా చేశారని ఆరో పించాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ వెంకట్రావు పేట రైతులకు ఫోన్ చేసి నీటి సమస్యలు లేకుండా చేస్తానని చెప్పి రైతులను దగా చేసారని అన్నాడు.. రైతు బంధు పెరు చెప్పి మిగతా సబ్సిడీలు ఎత్తివేశరని అన్నాడు..



## బీఆర్ఎస్ కు ఓటు వేస్తే కల్వకుంట్ల ఫ్యామిలీకి ఓటు వేసినట్టే.. రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 21 ...బీఆర్ఎస్ కు ఓటు వేస్తే కల్వకుంట్ల ఫ్యామిలీకి ఓటు వేసినట్టే అవుతుందని రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. జామై ఉస్మానియా నుంచి వారాసి కూడా చౌరస్తా వరకు బిజెపి ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూబౌద్ధ నగర్ డివిజన్ ను దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానన్న సీఎం కేసీఆర్ విస్మరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ వంశపార%శీ%పర్య రాజకీయం చేస్తుందన్నారు. సికింద్రాబాద్ అభ్యర్థికి ఓటు వేస్తే నరేంద్ర మోడీకి ఓటు వేసినట్లేనని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం బిజెపికి మద్దతు తెలిపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## బిజెపిలోకి భారీగా వలసలు

## చింతలూర్ బి.ఆర్.ఎస్ ఉప సర్పంచ్ బిజెపిలో చేరిక

### కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన బిజెపి అభ్యర్థి భోగ శ్రావణి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 21రాయికల్ మండలం చింతలూర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ ఉప సర్పంచ్ ధరవత్ ప్రభాకర్ మరియు 30 మంది యువకులు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాయికల్ మండల్ అధ్యక్షులు అన్నవేని వేణు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి...జగిత్యాల పట్టణ 39వ వార్డ్ కి చెందిన 50 మంది యువకులు భారత ప్రధాని నరేంద్రమోడి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పల్లికొండ రవి వర్మ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ లో చేరగా వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.బోగశ్రావణి...ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ ముత్యంరెడ్డి ఎస్టీ మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్ మండల జనరల్ సెక్రెటరీ తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బిక్కు నాయక్,సర్య నాయక్ పర్ష నాయక్, గంగాధర్ నాయక్ తిరుపతి నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఒకటవ వార్డులో గడప గడపకు ఆరు గ్యారెంటీలతో ప్రచారం లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆలేరు వార్త మిర్రర్ నవంబర్21:ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యను గెలిపించాలని ఆలేరుఒకటవ వార్డు, బూత్ నెంబర్ 190లో గడపకు గడపకు ప్రచారం లో పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల గురించి వివరిస్తు మరియు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. కెసిఆర్ రెండు పర్యాయాలు గా ప్రజలని మోసం చేశాడని, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, దళితులకు ఇస్తా అన్న మూడు ఏకరాలు, ఇల్లులు లేని నిరు పేదలకు డబల్ బెడ్ రూం అని, యువతకు ఉద్యోగాలు, ఉద్యోగం రానివారికి నిరుద్యోగ భృతి మూడు వేల కలిపిస్తా అని, ముస్లిం లకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్త అని మైనారిటీ సోదరులను మోసం చేశారని, గిరిజనులను కూడా మోసం చేశాడని, బీసీ బంధు అని చెప్పి బీసీ లను కూడా మోసం చేశాడని, ఇంకా ఎన్నాళ్ళు ఇలా పేద ప్రజలను మోసం చేస్తారని వివరించారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నిరూ పేద కుటుంబాల కోసం రేషన్ షాపు వెలితే తొమ్మిది రకాల నిత్య అవసర వస్తువులు వచ్చేవి ఇప్పుడు అవ్వి అయిన ఇస్తున్నవ కెసిఆర్ మా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఎలా బ్రతకాలి అని, అలాంటిది మల్ల మన పేద మధ్య తరగతి కుటుంబాలను ప్రజలను ఎలా ఓటు అడగాలనిపిస్తుంది అని.కాంగ్రెస్ అధికారం లోకి వస్తే మళ్ళీ రేషన్ షాపులో తొమ్మిది రకాల వస్తువులు ఇస్తామని అవ్వీ కూడా సన్న బియ్యం ఇస్తామని రైతు బంధు 15,000 ఇస్తామని, కౌలు రైతులకు కూడా 12,000 రైతు బంధు ఇస్తామని, అలాగే కరెంటు 200 వందల యూనిట్లు ఉచితం గా ఇస్తామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితం గా ప్రయాణించే వసతి కలిపిస్తామని, గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తామని ఇలాంటి పథకాలు మీకోసం కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చింది అని, ఇవి అన్ని గుర్తు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయయవలిందిగా తెలిపారు. ఈ ప్రచరం లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 21బీజగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం రోజున వేములవాడ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా దమ్మన్నపేట గ్రామంలో మాట్లాడుతూ నేను పార్టీలో పొలిటికల్ గా లేకముందే అనేక సేవా కార్యక్రమాలు చేశాను, ఎంతో మంది యువతీ యువకులకు ఉపాధి మార్గాన్ని కలిగించాను.నేను ప్రజా జీవితంలో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత వేములవాడ నియోజకవర్గంలోని ప్రజలకు మరింత సేవ అందిస్తానని మీకు నేను మాట ఇస్తున్నాను.మీ గ్రామాలలో అన్ని సమస్యలను నేను తీరుస్తాను.ఒకసారి అవకాశం ఇచ్చి చూడండి అని వికాసరావు మాట్లాడడం జరిగింది. వికాసానికి దమ్మన్నపేట ఆడపడుచులు మంగళ హారతులతో స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు తొగరి లక్ష్మీపతి, అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, బిజెపి పార్టీ కార్యకర్తలు, వివిధ గ్రామాల యువతీ యువకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రాగానే ఆరు గ్యారంటీలు పీఏపల్లి మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తా

### కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్

పీ. ఏ.పల్లి నవంబర్ 21 వార్త మిర్రర్ :కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలుపరుస్తామని దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనేవత్ బాలు నాయక్ అన్నారు.. మంగళవారం నాడు దేవరకొండ నియోజకవర్గం పీఏ పల్లి మండలంలోని పెద్దగట్టు, మేడారం మదారి గూడెం రంగారెడ్డిగూడెం అక్కంపల్లి దుగ్యాల ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సిపిఐ టీజేఎస్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి నేనేవత్ బాలు నాయక్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పర్యటించిన గ్రామాల దుస్థితి గ్రామాలలోని రవాణా వ్యవస్థ అంతర్గత రోడ్లు రైతు కూలీల కష్టసుఖాలను అడిగి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార బీఆర్ఎస్ పార్టీ పీఏ పల్లి మండలాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమైందని మండలంలోని గ్రామాలకు రవాణా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడంలో అధికార పార్టీ బిఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని వారన్నారు. గ్రామాలలో కనీస సదుపాయాలు కల్పించడంలో గ్రామాలను అభివృద్ధి పరచడంలో స్థానిక ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చొరవ తీసుకోలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 400 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ను అందిస్తామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల పథకాలను వెంటనే అమల్లోకి తెస్తామని వారు తెలియజేశారు. దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేయలేదని వారు మండిపడ్డారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మీ అమూల్యమైన ఓటును తప్పకుండా చేతి గుర్తుపై వేసి నేనావత్ బాలునాయకు ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. గత పది సంవత్సరాలుగా కల్లబొల్లి మాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగాపీఏ పల్లి మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,ఏ వి రెడ్డి ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి నారాయణ పిల్లి సత్య శ్రీ యాదగిరి యాదవ్ టిడిపి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ స్కుల కృష్ణయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్ల నరసింహారెడ్డి పీఏపల్లి ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు పల్లె సత్యనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బందోబస్తు బలగాలు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, నవంబర్ 21:తెలంగాణలో సాధారణ ఎన్నికల బందోబస్తులో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో కేంద్ర బందోబస్తు బలగాలు 200 బిఎస్ఎఫ్ జవాన్లతో కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాల కవాతు అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి భీమ్రావు అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ,మెట్పల్లి డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, సిహెచ్ సురేష్ కుమార్ సింగ్ అసిస్టెంట్ బిఎస్ఎఫ్ కమాండెంట్, ఎస్ హెచ్ దీపాంక అసిస్టెంట్ కమాండెంట్ బిఎస్ఎఫ్ , ప్రవీణ్ కుమార్ కోరుట్ల సీఐ, జి శ్యామ్ రాజ్ మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్, కిరణ్ కుమార్ కథలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



## కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ లో చేరికలు

త్రిపురారం నవంబర్ 21 వార్త మిర్రర్ :త్రిపురారం మండల కేంద్రానికి చెందిన 40 కాంగ్రెస్ పార్టీ కుటుంబాలను గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్,ఎమ్మెల్సీ కోటి రెడ్డి,రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రాంచంద్రనాయక్ గార్ల సమక్షంలో పార్టీ చేరడం జరిగింది.పార్టీలో చేరినవారుపడిశాల శేఖర్,పడిశాల ప్రసాద్,గాదెపాక శ్రీనివాస్, మేదరి కొండల్,అవిరెండ్ల మనోజ్,అవిరెండ్ల శ్రీనివాస్, గుడిగి సైదులు, పడిశాల ఎర్ర స్వాములు,పెద్దపంగ వెంకన్న,పెద్ద పంగ మహేష్, ఇరిగి ప్రవీణ్,పడిశం శ్రీకాంత్, పడిశాల ప్రశాంత్,పడిశాల నాగయ్య,పడిశాల సహదేవులు,బకిరం అజయ్, అల్లపల్లి దినేష్,పర్రె మహేష్, ఈగల ప్రవీణ్, కళ్లెం నరేష్, నందిపాటి ప్రభాస్,రెమటాల మహేందర్,పడిశాల మహేష్,పడిశాల రాజేష్, వల్లం దాస్ కాశయ్య,వల్లం దాస్ నాగరాజు,జొన్నలగడ్డ విజయ్,పడిశాల గణేష్, కొమ్ము ఆనంద్,దాసరి నాగయ్య,అవి రెండ్ల నాగయ్య,కిలారి శ్రీను,అనుముల వెంకన్న,ఇరుగంటి దుర్గయ్య,గండికోట సైదులు,నల్లబోతుల బిక్షం,రవితేజ,శ్రావణ్,కమర్ రాజ్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్ నాయక్,నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రా రెడ్డి,సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అవిరెండ్ల సైదులు కలకొండ వెంకటేశ్వర్లు బైరం కృష్ణ, బాతు నాగయ్య తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..



## రాయికల్ మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జోరుగా ప్రచారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 21రాయికల్ మండలం లోని కిష్టంపేట, అల్లీపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు మేనిఫెస్టోలో నీ ఆరు గ్యారెంటీ లను ప్రజలకు వివరించారు బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు ప్రజలను ఎలా మోసం చేశారని ప్రజలకు వివరించారు తనను మళ్ళీ గెలిపించాలని ప్రజలకు సేవ చేసుకునే అవకాశం మరొక్కసారి కల్పించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగేళ్ల రమేష్, ఆకుల అంజయ్యగౌడ్, కొమురెల్లి శరత్, సల్ల శ్రీను ఉపసర్పంచ్ చింతలపల్లి రాజేశ్వర్ రెడ్డి షేక్ దస్తగిరి అల్లిపూర్ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి ప్రజలు మిగతా గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ గెలుపుతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎంఎల్ఏ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి

వార్త మిర్రర్, తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 21 టిఆర్ఎస్ అభివృద్ధితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మరొకసారి అవకాశం ఇవ్వండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం బి ఆర్ ఎస్ పార్టీ ఎం ఎల్ ఎ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో భాగంగా మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి ఇంజాపూర్, మునగనూర్, తొర్రూర్, బ్రాహ్మణపల్లి లో మంచిరెడ్డి కిషన్ రెడ్డి రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందించి దేశంలోనే నెం.1రాష్ట్రంగా పేరుగాంచిందని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చానని మంచి రెడ్డి వివరించారు. నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ సేవకుడుగానే ఉంటానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. అత్యధిక నిధులు తీసుకువచ్చి తుర్కయంజాల్ మున్సిపాలిటిలో ఉన్న అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చి హడావుడి చేసే కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని తెలిపారు. ఈనెల 30 తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లేష్, డిసిసిబి వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, జిల్లా రైతుబంధు అధ్యక్షుడువంగేటి లక్ష్మారెడ్డి, మున్సిపాలిటి అధ్యక్షులు వేముల అమరేందర్ రెడ్డి, మున్సిపాలిటి అధ్యక్షురాలు అశ్విని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి కంటి రమేష్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## టార్చ్ లైట్ గుర్తుకు ఓటేసి ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి సైదయ్య జగన్

గుర్రంపోడు నవంబర్ 21 నవంబర్: ఎన్నికల ప్రచారంలో భాగంగా గుర్రంపోడు మండలంలో ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి సైదయ్య (జగన్) కొప్పోలు బొల్లారం లక్ష్మీదేవిగూడెం వెంకటపురం చామలై గ్రామలలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి మామిడి సైదయ్య జగన్ మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరూ కూడా రాజ్యంలోకి రావాలన్న ఆకాంక్షతో ధర్మసమాజ్ పార్టీ బలహీన వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీల తరుపున పోరాటం చేస్తుందని ప్రజలందరు టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మహా అన్నదాన కార్యక్రమం చేపట్టిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

హాలియా నవంబర్ 21 వార్త మిర్రర్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ షిరిడి సాయి మందిరం కమిటి అధ్యక్షుడు తేలపోలు శేఖర్ కార్యదర్శి బాణోతు సక్రూనాయక్ కోశాధికారి మిట్టపల్లి శివకుమార్ ఆలయ ధర్మకర్త మిట్టపల్లి సుబ్బారావు ప్రధాన అర్చకులు వి మనోజ్ పాండే గురుస్వామి మేడిపల్లి మోహన్ రావు ల ఆహ్వానం మేరకు సాయి మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది తదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి గారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్బంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయి దయతో అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్ రెడ్డి మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి కొంపల్లి సీతారామచంద్ర స్వామి గుడి చైర్మన్ రాజయ్య,షేక్ ముస్తాఫ పల్ రెడ్డి లక్ష్మారెడ్డి వివియస్ ప్రసాద్ కోమటి మధు కొంపల్లి నారాయణ రెడ్డి ఇస్రం లింగస్వామి వంగాల భాస్కర్ రెడ్డి అనుముల కోటేష్ గజ్జల శివానంద రెడ్డి నితిన్ బ్రహ్మాచారి శ్రీను ముదిరాజ్ భక్తులు మహిళలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ మండలంలో గడప గడపకు ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 21జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేసిన : ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందరు నాయక్ తాట్లవాయి, కైరిగూడెం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది.వారి వెంట పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు...

## బాలు నాయక్ గెలుపు కోరుతూ 15వ వార్డులో ఎన్నికల ప్రచారం వార్డులో ఇంటింటా ప్రచారం బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

దేవరకొండ నవంబర్ 21 వార్త మిర్రర్ దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ నాయక్ గెలుపుని ఎవరు ఆపలేరని దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి యూనుస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి నజీర్ అహ్మద్ మాజీ కౌన్సిలర్ ఆసిఫ్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం గెలుపు కోరుతూ ఆయన సతీమణి జ్యోతి ప్రసన్న తో కలిసి 15 వ, వార్డ్ లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ లభివృద్ధి కోసం బాలునాయక్ ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలోనే జరిగిందని పేర్కొన్నారు .ఎమ్మెల్యే బాలునాయకు ను ముస్లిం మైనార్టీలు ఎన్నటికీ మర్చిపోరని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటింటికి ఆరు గ్యారెంటీల స్కీం కరపత్రాలను పంపిణీ చేశారు .ప్రతి ఇంటిలో బాలు నాయక్ అంటే అభిమానించే కార్యకర్తలు ప్రజలు ఉన్నారని తెలిపారు. బాలు నాయక్ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తామని పేర్కొన్నారు. హతీక్ ఆధ్వర్యంలో కాలనీకి చెందిన 100 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి దేవరకొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేనావత్ బాలు నాయక్ సతీమణి జ్యోతి, ప్రసన్న, పట్టణ అధ్యక్షుడు ఎండి యూనుస్ , దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ,దేవరకొండ పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు ,దేవరకొండ ఎంపీపీ నల్లగాస్ జాన్ యాదవ్, రైతుబంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, కౌన్సిలర్లు నేతల భాగ్యలక్ష్మి శ్రీనివాస్, పొన్నబోయిన భూదేవి సైదులు ,పిఎసిఎస్ డైరెక్టర్ గెలమోని యాదయ్య, ఎండి నజీర్ హతిక్,ఆసిఫ్ , అమీర్ ,ఉమేర్ ,భారీ, తమీం, ఎస్సాన్ కలీం ఖాదర్ కాజా సలీం, నస్రీం, ఫైజాన్ ,అంకూరి ప్రసాద్ , అంకూరి రాజేష్, ఆనంద్ రావు, ఇంతియాజ్, సిపిఐ నాయకులు వెంకట్ రాములు, మల్లయ్య, జాకీర్, అదిల్, తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగుట్ట డివిజన్ లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 21.. సికింద్రాబాద్ నియోజకవర్గంలో డిప్యూటీ స్పీకర్,అభ్యర్థి పద్మారావు గౌడ్ డిప్యూటీ మేయర్, శ్రీలత శోభన్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి చేపట్టారని తాను సికింద్రాబాద్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను చేపట్టానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ,తెలంగాణ పెద్దన్న రాజేష్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## మహిళలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరిద్దాం చేతి గుర్తుకు ఓటు వేద్దాం:కర్నాటి స్వప్న శ్రీనివాస్

కొండ మల్లేపల్లి నవంబర్ 21 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గం నుండి సిపిఐ మరియు టీజెఎస్ లు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్ గెలుపు తథ్యం అని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు తోటపల్లి కళమ్మ అన్నారు.. మహిళా లోకం అంతా బాలు నాయక్ వెంటే ఉన్నారని, బాలు నాయక్ గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న క్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అని, మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తుందని అన్నారు.. మహిళలంతా చేయి గుర్తుకు ఓటు వేసి బాలు నాయక్ ని ఎమ్మెల్యే గా గెలిపించుకోవాలని ప్రజలను కోరడం జరిగింది.



## మహేశ్వరం మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి

వార్త మిర్రర్... రంగారెడ్డి జిల్లా ప్రతినిధి–మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పేట జ్యోతి నాయకులు పేట నరసింహ తాండ్ర నరసింహ మహిళా నాయకురాలు లావణ్య మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్పొరేటర్ సిద్దాల బీరప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు . పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కార్తీక్ రెడ్డి ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను,చూసి రానున్న కాలంలో మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ గెలుపు తప్పనిసరి అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ . తీగల విక్రం రెడ్డి కార్పొరేటర్లు ఏ. అనిల్ కుమార్ యాదవ్ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం 6 వార్డు లో బి ఆర్ ఎస్ ఇంటింటి ప్రచారం

ఆమనగల్లు వార్త మిర్రర్ న్యూస్ నవంబర్ 21అమనగల్లు మున్సిపాలిటీ పరిధి 6 వార్డు లో ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపు కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం కొనసాగించారు. తెలంగాణ అభివృద్ధి సంక్షేమాల మ్యానీపేస్టో ను వార్డు సభ్యులకు వివరిస్తూ జైపాల్ యాదవ్ ని వారు చేస్తున్న కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధిని చూసి మరో మారు భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తోట కృష్ణ యాదవ్. దేరంగుల వెంకటేష్. కొమ్ము ప్రసాద్. పూసల భాస్కర్. వరికుప్పల గణేష్. బొల్లు గణేష్. రేపని శివ. ఎండి పాషా. తదితరులు పాల్గొన్నారు



## అంతారం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు

### ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి వార్తా మిర్రర్ న్యూస్ నవంబర్ 21తలకొండపల్లి మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అంతారం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించే ముందు గ్రామంలో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి,వైఎస్ఆర్ టిపి కల్వకుర్తి ఇంచార్జ్ చీమర్ల అర్జున్ రెడ్డిలు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులతో కలిసి ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తిలో గెలిపించాలని,ప్రతి పేదింటి కుటుంబాలకు అండగా ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్‌తోనే కల్వకుర్తి అభివృద్ధి సాద్యం అవుతుందని చేతి గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు.అపూర్వమైన స్వాగతం పలుకుతున్న ప్రజలకు కృతజ్ఞత భావంతో ప్రజలందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి చేసుకుందామనీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.



## గడప గడప కు ప్రచారంలో పాల్గొన్న చల్మెడ కూతురు నివేదిత

కథలాపూర్ వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 21జగిత్యాల జిల్లాకథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో మంగళవారం రోజున చల్మెడ లక్ష్మినర్సింహా రావు కూతురు నివేదిత గడప గడప కు ప్రచారం నిర్వహించారు. అనంతరం మహిళలను కలిసి ప్రభుత్వం చేస్తున్న పథకాలను వారికీ వివరించారు. అలాగే ముమ్ముందు ఈ సంక్షేమ పథకాలను కొనసాగించాలంటే బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మినర్సింహా రావు కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ జవ్వాజి రేవతి, సర్పంచ్ పోతు సిందూజ–రాజశేఖర్, ఉపసర్పంచ్ జవ్వాజి శ్రీనివాస్,పాక్స్ వైస్ చైర్మన్ శీలం మోహన్ రెడ్డి,బి ఆర్ యస్ సీనియర్ నాయకులు ఎన్నమనేని సాగర్ రావు, కాల్వ సత్యనారాయణ, నుస్కూరి భాస్కర్,జవ్వాజి లచ్చుం,ఎండి. సత్తార్, శీలం రమేష్ రెడ్డి, కొండాడి సునీల్ రావు,ఓలపు కొండగట్టు,మారుతి, రంగు నారాయణ,కొండగట్టు,పబ్బ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి సీఎఫ్ఎల్ కౌన్సిలర్ విజయ్ కుమార్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి నవంబర్ 21 జగిత్యాల జిల్లా కోరుట్ల లో సి.ఎఫ్.యల్ మేడిపల్లి వారి ఆధ్వర్యంలో రష్మీధర్ తేజ డిగ్రీ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాలలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలి విద్యార్థి దశ నుంచి పొదుపు పట్ల అవగాహన ఉండాలని భీమా పథకాలు, నామిని ఉపయోగాలు,వివిధ బ్యాంకింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్స్, సి.ఎఫ్.యల్ కౌన్సిలర్ నాగేంద్ర ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## పట్నంలో మార్పు రావాలంటే కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి

### ఇబ్రహీంపట్నం అభివృద్ధికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది

### కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్,ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 21శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు సీతారాంపేట్ , నోముల, లింగంపల్లి ,మంచాల , చిత్తాపూర్, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, చెన్నారెడ్డి గూడ, పి సీ తండా, బండలేమూరు గ్రామాలలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి గురువారం జోరుగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల లోని మహిళలు మంగళహారతో ఘన స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇల్లుకట్టించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టించిన పేదవారి ఇండ్లు నేడు మురికి కూపంలా తయారైందనీ విమర్శించారు. మేము అధికారంలోకి రాగానే గ్రామాలను అద్దంలా తయారు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదవారికి అండగా నిలుస్తుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ ఏం చేయలేదని అన్నారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో తెలంగాణ అధికారం లోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, అధికారంలోకి రాగనే మహిళలకు ప్రతీ నెల రూ 2500,కేవలం రూ 500 లకే వంట గ్యాస్ సిలిండర్,ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం,ప్రతీ ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి రూ15,000, రూ12,000 వ్యవసాయ కూలీలకు వరి పంటకు క్వింటాల్ కు రూ 500 బోనస్., ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం,విద్యార్థులకు రూ 5 లక్షల విద్యా భరోసా కార్డు అందిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుంది తన విజయం ఖాయమని అన్నారు. ఓటర్లందరూ హస్తం గుర్తుకు ఓటేసి తన గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమ%శీ% లో జెడ్పిటిసి భూపతి మహిపాల్, మర్రి నిరంజన్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, రాము నాయక్, మహేష్ మహారాజ్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ మహిళలు, వృద్ధులు, తదితరులు,పాల్గొన్నారు.



## కాంగ్రెస్ కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

మందమర్రి, నవంబర్ 21,వార్త మిర్రర్:–రాష్ట్రంలో,నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గాలి వేస్తుందని,కాంగ్రెస్ కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని,నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ప్రజలు, కుల సంఘాల నాయకులు కాంగ్రెస్ లో చేరడమే ఇందుకు నిదర్శనమని కాంగ్రెస్ నాయకుడు బండి సదానందం యాదవ్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని బండి సదానందం నివాసంలో అందుగుల పేట గ్రామపంచాయతీ కో ఆప్షన్ సభ్యురాలు గోపతి శారద ఆధ్వర్యంలో మేడారం,నార్లాపూర్,విద్యానగర్, మారుతి నగర్ లకు చెందిన సుమారు 200 మంది మహిళలు, యువకులు,ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి బండి సదానందం పార్టీ కండువాలు కప్పి,సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి,నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్త మిర్రర్
బుధవారం, నవంబరు 22, 2023

# మును"గోడు"ను తీర్చిన ప్రభాకరుడు

**కూసుకుంట్ల కృషితో ప్రగతి పథం లో మునుగోడు**

**చౌటుప్పల్ లో శరవేగంగా కొనసాగుతున్న**

**100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు**

**కోట్ల రూపాయలతో గ్రామాలలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు**

**సమస్తాన్ లో గిరిజన గురుకుల పాఠశాల...**

**మూడు చోట్ల చేనేత క్లస్టర్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్**

**ఇదంతా ఉప ఎన్నికల అనంతరం కూసుకుంట్ల కృషితో మునుగోడు లో జరిగిన అభివృద్ధి అంటున్న జనం**

**అధికారం కోసం కాదు... అభివృద్ధి కోసం మరొక్క అవకాశం ఇవ్వమంటున్న ప్రభాకర్ రెడ్డి**

**ఎన్నికల ప్రచారంలో దూసుకువెళ్తున్న కారు... బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**











( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

మునుగోడు ప్రజల ఇబ్బందులను తీర్చిన ఘనత ప్రస్తుత శాసనసభ్యులు, బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కే దక్కుతుందని స్థానికులు అంటున్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ఆయన గత ఏడాది కాలంగా అహర్నిశలు శ్రమించారని చెబుతున్నారు. గత ఏడాది నవంబరులో మునుగోడు అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికలు జరగగా, ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం పై నమ్మకంతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించారు. ఉప ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గత 11 నెలల కాలంగా ఒక్కొక్కటి అమలు చేస్తూ, వస్తున్నారని పేర్కొంటున్నారు. చౌటుప్పల్ పట్టణంలో 38 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రి పనులను మంత్రులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి లతో కలిసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.. ప్రస్తుతం వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పన కోసం మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డిలు స్వయంగా సమీక్షించి రూపొందించిన రోడ్ మ్యాప్ అమలు చేయడంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అలుపెరుగని కృషి చేస్తున్నారు. ప్రతి గ్రామంలోని అంతర్గత రోడ్లను సిసి రోడ్లు గా నిర్మించడమే కాకుండా, పట్టణ ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు చండూరు మున్సిపాలిటీ, చౌటుప్పల్ మున్సిపాలిటీలలో యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. గ్రామాలను అనుసంధానించే రోడ్ల పునరుద్ధరణ కోసం 74.16 కోట్లతో టెండర్ ప్రక్రియను పూర్తి చేయడమే కాకుండా, బీటీ రోడ్ల నిర్మాణానికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక మునుగోడు నియోజకవర్గ పరిధిలోని మూడు ప్రాంతాలలో చేనేత క్లస్టర్ల ఏర్పాటు కోసం 3.86 కోట్ల రూపాయలను వెచ్చించినట్లు తెలిపారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఈ ఏడాది నుంచి తాత్కాలిక భవనంలో గిరిజన గురుకుల పాఠశాల ఏర్పాటుకు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చొరవ తీసుకున్నారు.. ఇలా ఉప ఎన్నికలకు ముందు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో అగ్రగామీగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కృషి చేస్తున్నారు.. తనకు అధికారం కోసం ఎమ్మెల్యేగా గెలిపించమని కోరడం లేదని, తాను ప్రారంభించిన అభివృద్ధి పనులను పూర్తి చేయడానికే మరొకసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నట్లుగా ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కూసుకుంట ప్రభాకర్ రెడ్డి ఎక్కడ ప్రచారాన్ని నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మునుగోడు లో జరిగిన అభివృద్ధిని చూసి... ప్రజలు మరొకసారి మునుగోడులో బీఆర్ఎస్ కు పట్టం కట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు గౌడ్ -ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**







యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : మల్కాజ్గిరి నియోజకవర్గంలో మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు పల్లె లక్ష్మణరావు గౌడ్ బద్దం ధనంజయ గౌడ్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పల్లె లక్ష్మణ్ గౌడ్ బద్దం ధనంజయ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కుల వృత్తులకు జీవం పోసింది కెసిఆర్ అని అన్నారుతెలంగాణలోని ప్రతి జిల్లాకు గౌడ సంక్షేమ భవనంతో పాటు కోటి రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.కల్లు గీత కార్మికుల మరణాలు ఆరికట్టాలని పొట్టి తాటి, ఈత చెట్లు నాటరన్నారు. ప్రతి సంవత్సరం 20 కోట్ల రెంటాల్స్ మాఫీ చేసారన్నారు.103 కల్లు సొసైటీలు తెరిపించారన్నారు . సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహిస్తునన్నారు. వైన్స్ లో 15% రిజర్వేషన్ తీసుకొచరన్నారు. హైదరాబాద్ నడిఒడ్డున నీర కేఫ్ నిర్మించారన్నారు. కల్లు గీత కార్మికుల కోసం గీత భీమా తీసుకొచ్చారన్నారు. హరితహారంలో భాగంగా ఈత తాటి వనలు ఏర్పాటు చేసి 4 కోట్ల చెట్లు నాటరన్నార గత పది సంవత్సరాలనుండి ఎక్సజ్ ఆఫీస్ నుండి ఒక్కరు కూడ మన కల్లు దుకాణం కడుప తొక్కలే అన్నారు.అంటే మనం అర్థంచేసుకోవచ్చు మనల్ని బిఆర్ఎస్ పార్టీ ఎలా చూసుకుందో. తెలంగాణలో ఉన్న గౌడ్ల పూర్తిస్థాయిలో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందాని తెలిపారు.మనకు సేఫ్టీ మోకుల ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందాన్నారు.సేఫ్టీ మోకుల ట్రాయల్స్ రన్ నడుస్తున్నాయని తెలిపారు పల్లె లక్ష్మణ్ గౌడ్ బద్దం ధనుంజయ గౌడ్ ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి గౌడ సంఘం అధ్యక్షులు నేమురి శ్రీధర్ గౌడ్, బత్తిని నరసింహా గౌడ్ , అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, గొట్టిముక్కల శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ జ్యోతి,టి.ఎన్ కృష్ణ గౌడ్,వాసగోని శ్రీనివాస్ గౌడ్,రాజశేఖర్ గౌడ్, కృష్ణ గౌడ్,విరస్వామి గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ రోడ్ షో

## ఫుల్ సక్సెస్.! బిఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి నియోజకవర్గం వలిగొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేటీఆర్ రోడ్ షో ఫుల్ సక్సెస్ .! భువనగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్ .! రోడ్ షో నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు యువజన విభాగం నాయకులు అనుబంధ సంస్థ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని కేటీఆర్ రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు భువనగిరి పట్టణ కేంద్రాన్ని గులాబీమయం! చేశారు.! స్వచ్ఛందంగా ప్రతి గ్రామం నుంచి కదిలిన జనం.! తాజ్పూర్ గ్రామం నుంచి భారీ ర్యాలీతో బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు యువజన విభాగం నాయకులు రోడ్ షోలో ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పైళ్ల శేఖర్ రెడ్డి ( హైట్రిక్) విజయానికి కేటీఆర్ రోడ్ షోతో రుజువైందని తెలిపారు రాజకీయ విశ్లేషకులు



## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డికి యాచారం మండలంలో ప్రజల నీరాజనాలు

### తీన్మార్ మల్లన్న

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి నవంబర్ 20 : ఫార్మసీటీ భాదితులకు బరోస కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యంమని, ఫార్మసీటి తో అగమైన రైతుల జీవితాల్లో కాంగ్రెస్ పార్టీయే వెలుగు నింపుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కన్వీనర్ తీన్మార్ మల్లన్న యాచారం మండలం రోడ్ షోలో సోమవారం పాల్గొని అన్నారు. యాచారం మండలంలోని తమ్ముల్లోని గూడెం, చింతపట్ల, మల్గేజ్ గూడా, నక్కర్త మేడిపల్లి, తాటిపర్తి, కురుమిద్ద, నజిక్ సింగారం,అయ్యవారిగూడెం, నంది వనపర్తి, మొగుళ్ల పంపు,యాచారం తదితర గ్రామాల్లో పర్యటించి టిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రమాదకరమైన ఫార్మసీటీని రద్దు చేయాలంటే కాంగ్రెస్ రావాలి. అదే విధంగా ఫార్మసీటీ వద్దని ఉద్యమాలు నడిపించిన రైతులపై చేసిన కేసులను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎత్తి వేస్తుందన్నారు. మనకు పరిపాలన చేసే ఎమ్మెల్యే కావాలి ,పత్తాలు ఆడే ఎమ్మెల్యే మంచి రెడ్డి ని ఇంటికి సాగనంపుదా మన్నారు.

**ఇబ్రహీంపట్నం ని కాపాడుకుందాం**

ఇబ్రహీంపట్నం సర్వతోముఖాభివృద్ధి మన మల్ రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్య నవ్వుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను వంద రోజుల్లో తప్పకుండా అమలు చేస్తారని ఆయన ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి, జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి తనదైన శైలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఆగడాలను ప్రజల ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో మర్రి నిరంజన్ రెడ్డి,కొత్త కురుమ శివకుమార్ రాచర్ల వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొని రోడ్ షోను విజయవంతం చేయడం జరిగింది.